వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్-అమరావతి .కధలు కబుర్లు



Writer contact- 630196990 watsap 9908482191

15. వీరుడా ఆగు **. ..   06-07-25**

వీరబాబు అని పిలవబడే రఘువీరబాబు -రాయల సీమ ఫ్రాక్షనిస్ట్ ఏరియాలో ఫ్రాక్షనిజాన్ని అతి కఠినంగా ఆచరించే కుటుంబపు వారి అమ్మాయని ప్రేమించి , ఆమెను లేవదీసుకొని ,అక్కడికి వెయ్యి మైళ్ళ అవతల , అమలా పురంలో వున్న అమ్మమ్మ గారింటికి బయలు దేరాడు . అమ్మమ్మ కోనసీమ కోడి కత్తులతో తమకు రక్షణ కల్పిస్తుంది అని. ఫ్రాక్షనిజాన్ని

అతి కఠినంగా ఆచరించే ఆ కుటుంబపు వారు వేటకొడవళ్లు - నాటు బాంబులు తీసుకొని వీర బాబు నడుపుతున్న పిల్సర్ బైక్ వెంట తగులుకున్నారు . చేజ్ జరుగుతూ వుంది .

"వీరుడా .. బండి ఆపు " అన్నది ఆపిల్ల . తనను లేవతీసుక రావటంలో నేను చూపించిన వీరత్వానికి మెచ్చి పిల్ల అట్లా అంటున్నదని - శోభనం నాలో అచ్చమైన వీరుడుని చూస్తుందని ఊహించుకుంటూ వీరా మురిసాడు .

" ఆ . ఏంటి ? ఏమొచ్చింది ? క్షణం ఆగినా నా ప్రాణాలు పోతయ్యి - మీ వాళ్ళ చేతుల్లో. నీకేమీ కాకపోవచ్చు గానీ " అన్నాడు వీరుడు . ఇంతకు గంటకు ముందు అయితే అతడు " ఆ ఏంటి నా ముద్దా మందారం-- అనో బంగారం ? అని అడిగే వాడు . ఇప్పుడు ఆ అమ్మాయి తన బండెక్కి తనతో కి బయలు దేరింది గాబట్టి నెక్స్ట పెళ్లిజరగక తప్పదు కాబట్టి - అతనిలోని మొగ కుంక అనాలోచితంగా బయటకి తొంగి చూసి అట్లా అడిగాడు .

"ప్రేమించి పెళ్లిచేసుకున్నా - నిశ్చితార్ధపు పెళ్లి చేసుకున్నా - పుట్టింటిని వదిలి పోవటం అంటే నడెట్లోకి పోవటమేనని - అమ్మాయిలందరికీ వుండే స్థిర అభిప్రాయం ఈమెకూ వున్నది . దానితో , అతనిలో ని మొగకుంక నిద్రలేవాగానే ఆమెలోని ఆడసింహం కూడా నిద్రలేచింది . అంటే మొగుడు అనబడే మొగాడి వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకు వస్తుందో అనే ముందు ఆలోచన / అప్రమత్తత ప్రతి ఆడవాళ్ళలో నిద్రలేచినట్లు యీామెలోనూ నిద్రలేచింది అని .

అప్పుడు ఆ రాయల సీమ పిల్ల " ఆ బండి తాళాలు ఇట్లా ఇవ్వు . నేను ఈ వాటర్ బాటిల్ తో - ఆలా వెళ్ళొస్తాను . నిన్నటి నుండి విరోచనాలు అవుతున్నవి " అంది .

"ఆ సంగతి నిన్ననే చెప్పవా ? ఈ లేచిపోవటం నెక్స్ట కి పెట్టుకుందుము . ఇప్పుడు మీవాళ్ళకు దొరికితే నా గతేమిటి ? . నీకైతే వేరే పెళ్లి అవుతుంది "

" నేనెందుకు చెప్పాలి . నేను చెప్పకుండానే నా బర్త్ డే తెలుసుకున్నావు - నాకిష్టమైన రంగేదో, ఫుడ్ ఎదో తెలుసుకున్నావు . నేను నీరసంగా వున్నది చూసి నాకు విరోచనాలు అని ఏమాత్రం తెలుసుకోలేవా ? ప్రతి దానికి నన్నంటం కాదు . నీకప్పుడే నా మీద ప్రేమ తగ్గి పోయింది "

" నీ నీరసం చూసి - నువ్వు సుకుమారాలు పోతున్నావనుకున్నాను "

" నేను ఒరిజినల్ గా సుకుమారినే . సుకుమారాన్ని ఎవ్వరైనా పెళ్లయినాకనే చూపిస్తారు . ఇప్పుడు నువ్వు చూస్తున్నది నీరసం ."

" కానీ నువ్వు ఎప్పుడూ ఇట్లాగే కనపడేదానివి "

" విరోచనాలు అనేవి నాకెప్పుడూ ఉంటాయి . నా పెద్దపేగులో చిన్న ట్రబుల్ వుంది గంటకోసారి తప్పదు " అని అమ్మాయి చెట్ల చాటు కి పరుగెత్తింది . వీరుడు అట్లాగే ఆగివున్నాడు .

"ఆగు వీరుడా "అనంగానే ఆగిన మన వీరా ప్రాణం ఉంటుందా ? పోతుందా ? ఒక వేళ ఇప్పటికి ఉంటే - నెక్స్ట కు వున్న ఆ 900 కిలోమీటర్లు దాటేలోపు ఎంత ఉంటుందో ఎంతపోతుందో ? ఎవరు చెప్పగలరు .

హాస్య కధలలో నీతి ఉండదు అనుకుంటాము - కానీ ఎ పిల్లనైనా లేవతీసుకొచ్చేముంది ఆమె గురించిన అన్ని సంగతులూ ఇంక్లూడింగ్ పెద్ద పేగు చిన్న పేగు సంగతులు- పీరియడ్స్ రెగులర్ గా వస్తున్నావా లేవా అనేది పూర్తిగా తెలుసుకోవాలి అని ఇందులో నీతి. పీరియడ్స్ రెగ్యులర్ గా రాకపోతే పిల్లలు పుట్టేది ట్రబుల్ అవుతుంది - ఆ ట్రబుల్ తో ప్రేమ వివాహం విచ్చి పోవచ్చు నెమో అనే దృష్టితో అడగాలి కానీ వేరే ద్రుష్టి అనవసరం .
వీరులు తెలుసుకోవాల్సిన ఇంకో నీతి "అమ్మాయిలందరూ - పుట్టుకతోనే సుకుమారులు . పెళ్లి అయినాక మాత్రమే వారు తమ సుకుమారాలు చూపిస్తారు " అని ఈ అమ్మాయి అన్న మాటలు అక్షర సత్యము .మన మగ వీరుడు ఈ మాటలకు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చివుండవల్సింది . . భార్యల యొక్క సుకుమారతను- మొగుళ్ళు తట్టుకోలేక పోయినపుడు - అవి గృహ కలహాలు - గృహ విచ్చిన్నాలు -విడాకులు అవుతున్నవి . ఏమైనా సరే చక్కగా బ్రతక వలెనంటే మొగవారు ఆడవారి మాటలకు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చుతూ ఉండాలీ " అని మన మొగ వీరుడికి తెలిసిఉంటే బ్రతికి పోయేవాడు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కధ

14. వాళ్లేమంటున్నారో **?** 03-07-25

మన వాడు ఉమా శంకరం ఒకసారి అమెరికా వెళ్లి వచ్చాడు .వచ్చిన తరువాత అంతటితో ఊరుకోకుండా - తన పేరుమీద ఏ ఇన్విటేషన్ చేసినా అందులో ఇట్లు మీ "అమెరికన్ ఉమా శంకరం " అని ప్రింట్ కొట్టించే వాడు . అమెరికాలో స్వర్గము వున్నది ? మన అమరావతి లో ఏమున్నది అని అయన ప్రశ్నిస్తూ ఉంటాడు . ఈయనను "అమెరికన్ ఉమా శంకరం " అనటానికి బదులు "అమరావతి ఉమా శంకరం" అంటే - మనకు ఆయనతో లొల్లి అయినట్లే . పుట్టిపెరిగిన , జన్మభూమి ఐన అమరావతి కన్నా ఎక్కడో వున్నా అమెరికా ఏ స్వర్గము అని అయన చెప్పినందున ఆయనమీద అమరావతి అమరేశ్వరునికి ఎదో ఒక కోపము రాక తప్పదని , వస్తే ఆ సంగతి వారే చూసుకుంటారు లెమ్మని చెప్పి మనము వదిలి వేద్దాము .

అమెరికన్ .యూ . ఎస్ . ఒక పార్కులో కూచొని వున్నాడు . అయన చూస్తూ ఉండగానే ఆకాశం లోని ఒక మబ్బు కిందకు వంగి - ఒక గరాటు ఆకారం దాల్చింది .ఆ గరాటు లోనుంచి ఓ నలుగురు
వింత జీవులు కిందకు జారి పడ్డారు - నూనె పాకెట్ లో వున్న నూనె గరాటు ద్వారా నూనె డబ్బాలోకి జారి పడ్డట్లు జాయిగా జారి కిందకు పడ్డారు . వారిని చూస్తూనే వారు యమ భటులు అని మన అమెరికన్ గుర్తు పట్టాడు.
సరే ఈయన చూస్తూ ఉండగానే -ఒకోతి తనను ఎవరో వెంటపడి తరుముతున్నట్లు , వచ్చి కరెంటు స్తంభం ఎక్కేసింది . ఊగుతున్న దానితోక రెండు కరెంటు లైన్లనూ ఒకే సారి తాకటం తో

దానికి షాక్ తగిలి అది చచ్చి కిందపడింది . ఈ చచ్చిన కోతి డైరెక్ట్ గా వెళ్లి తనని తరుముకు వచ్చిన కుక్క నెత్తిన పడింది . కుక్క తిక్క తిక్కగా రోడువుపై పరుగెత్తింది . అదే రోడ్డుపె ఎల్ బోర్డు కారు నడుపుతున్న - నారాయణ / కారాయణ కంగారుపడి కుక్కమీద కు కారు ఎక్కించి ఆపై మర్యాదగా పక్కకి పోయి చెట్టును గుద్దేసాడు . కుక్కా చచ్చింది - ఆయనా చచ్చాడు . అయన పక్కనే వున్న అయన ప్రియురాలు కూడా చచ్చింది . ఒకే దెబ్బలో ఇన్ని వరుస చావుని బట్టి వచ్చిన వాళ్ళు కచ్చితంగా యమబంట్లే అని మన అమెరికన్ కి నమ్మకం కుదిరింది .

కోళ్లు పట్టుకెళ్ళేవాళ్ళు వాటి కాళ్ళు పట్టి వ్రేలాడ వేసి తీసుకు వెళ్లినట్లు యమభక్తులు ఆ నాలుగు ప్రాణుల జీవాత్మలను కాళ్ళు పట్టి పైకి లేపి ఆకాశం లోకి లేచారు . లేచిన వాళ్ళు వాళ్ళ దారిన వాళ్ళు పోకుండా మన అమెరికన్ వంక చూసి "తీసుకోవాలనుకున్నవి తీసుకుని పైకి రా " అని చెప్పి వెళ్లిపోయారు .

"పైకి పోయేటప్పుడు ఎవరూ ఏమీ తీసుకు పోలేరు "అని మన అమెరికన్ కు తెలుసును లే . కానీ వీల్లైతే ఏదన్న తీసుకో పోవాలనే కోరిక నైతే వుంది . దేముడు అట్లా ఏదన్న శాంక్షన్ చేశాడా అని ఈయనకు అనుమానం వచ్చింది .

మన అమెరికన్ ఫున్నీ గా కూడా ఆలోచిస్తాడు . స్వర్గం లో
కోరినవి- కోరినన్ని తినొచ్చు . చివర్లో గ్యాస్ ట్రబుల్ వస్తే ఎట్లాగూ ? అందువల్ల ఈనో తీసుకెడదాము అని , ఒకవేళ నరకానికి వెడితే అక్కడి వాళ్ళు ఎన్నో బాధలకు గురిచేసి నెప్పి తెప్పిస్తారు . వాళ్ళ టార్గెట్ అదే కదా ? . అందుకని కొన్ని పెయిన్ కిల్లర్ గోళీలు తీసుకెడదామని ఈయనకు వుంది .అందువల్ల "తీసుకోవాలనుకున్నవి తీసుకుని పైకి రా " వాళ్ళు తనకు పెర్మిషన్ ఇస్తున్నారా ? అని మన అమెరికన్ ఆలోచించాడు .

గత కొన్ని సంవత్సరాలుగా మన అమెరికన్ తనకు తెలిసిన వాళ్ళు ఎవరు ఎక్కడ చని పోయినా అక్కడి వెళ్లి - వాళ్ళు శ్రార్ధకర్మలు సరిగ్గా చేసుతున్నారా లేదా అని పరిశీలించి - ఏదన్నా లోపం కనపడితే వాళ్ళని కడిగి పారేసి వస్తున్నాడు . ఈయన వెళ్లే చోటు భారత దేశపు దేశపు బోర్డర్స్ మధ్య ఎక్కడవున్నా సరే వెళ్లి పోతాడు . అందుకని ఆయన కొడుకు 'నీకా ప్రయాణాలు - ఆ తగాదాలు అవసరమా ? హాయిగా విశ్రాంతి తీసుకో అని చెపుతూ వున్నాడు . ఈయన తీసుకుందాము అనే అనుకుంటూ వున్నాడు కానీ "వారు చేసే శ్రార్ధ కర్మలలో లోటు జరిగితే ఎట్లా? ఆనక "అన్నీ తెలిసిన నీవే అట్లా చూస్తూ ఊరుకుంటే ఎట్లా ?" అని ఎవరన్నా అంటరాని జంకి ఈయన విశ్రాంతి తీసుకోవటం లేదు . ఇప్పుడు వాళ్ళు "తీసుకోవాలనుకున్న విశ్రాంతి తీసుకుని పైకి రా " అని పిలుస్తున్నారా ఏమి? అని ఆలోచించాడు .

మన అమెరికన్ కు మందు వేసే అలవాటుంది . డాక్టర్ వద్దు అన్నాడు . ఆయనకు తెలియకుండా ఓ గుక్క తీసుకుందాము అని ఈయన అనుకుంటూ వున్నాడు .తీసుకోవాలన్న ఆ గుక్క మందు తీసుకొని పైకిరా అని వాళ్ళు పిలుస్తున్నారా ఏమా అని కూడా మనవాడు ఆలోచించాడు .

ఒకానొక కాలంలో మనవాడు కూడా తన కోడలిలో దేవతను చూసాడు . అందుకని గతించి పోయిన తన భార్య యొక్క బంగారపు నగలన్నీ కోడలికి ఇచ్చి వేసాడు . ఇప్పుడు ఆమె దేవతలాగా ఉండటం లేదు . ఆమెమీద కోపంతో ఆమెకిచ్చిన నగలను వాపసు తీసుకోని వాటిని మనుమరాలికి ఇద్దామని ఆలోచిస్తూ వున్నాడు . కోడలైనా ఆ బంగారు నగలను తన కూతురి అంటే మనుమరాలకేఇస్తుంది . కానీ ఇచ్చిన కీర్తి - పేరు తనకు దక్కాలని ఈయనకు కోరికగా వుంది . వాపసు తీసుకోవాలనుకుంటున్న బంగారాన్ని వాపసు తీసుకొని పైకి రా - నీకు అట్టే టైం లేదు అని వారు చెపుతున్నారా ? అని మన అమెరికన్ ఆలోచించాడు . మన అమ్రికం - గోశాలకు వెళ్లి అక్కడ వున్న ఓ గోవును దత్తత తీసుకోవాలని అనుకుంటూ నే వాయిదా వేస్తూ వస్తున్నాడు . అట్లాగే ఓ అనాధాశ్రమానికి వెళ్లి ఓ పేద బాలికకు చదువు చెప్పించే భాద్యత తాను తీసుకుంటానని చెప్పి - అందుకు తగ్గ ఏర్పాట్లు చేసి రావాలి అనుకుంటూ వున్నాడు .కానీ దాన్నీ వాయిదాలు వేస్తూ వస్తున్నాడు.. " ఇట్లా వాయిదాలు తీసుకోవద్దు - తీసుకోవాలనుకున్నవి తీసుకొని పైకి రా "అని వాళ్ళు చెపుతున్నారా ఏమిటి ?అని కూడా ఆలోచించాడు .

మన అమెరికన్ ఇంకా బాగా బాగా అలోచించి "ఆ వెధవలకు నాగురించి తెలియదు . "నేను తీసుకోవాలనుకున్నవి తీసుకో క పోతే - నన్ను పైకి తీసుకెళ్లే హక్కు వాళ్లకు కలగదు అని వాళ్లకు తెలియటం లేదు " అనికూడా ఫీల్ అయినాడు.

ఏదైనా తీసుకొని పైకి పోవాల్సి వస్తే కోడలుకిచ్చిన బంగారాన్ని వాపసు తీసుకోవటానికె అయన మొగ్గు చూపుతాడని - అయన కోడలే అన్నది .

మరి వాళ్లేమంటున్నారో?

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కధ - జీవితాన్ని చూసి నవ్వే అలవాటు- నన్నుచూసి మురిసే అలవాటు వున్న



నా భార్య ఉమా దేవి స్మృతికి ఈ కథ అంకితం .

13. అయన మనస్సులో **??** 30-06-25

ఈ సందుఈ చివరన మా డాక్టర్ ఆరెంపీ గారి క్లినిక్. ఈ సందుకుకు ఆ చివరన మా ఎంబీ బీఎస్ డాక్టర్ గారి క్లినిక్ . ఆ చివరన తగ్గలేదు అనుకున్నపుడు ఈ చివరికి వస్తారు జనం . అంటే ఈయనది అట్లా తేలిగ్గా కొట్టి పారవేయటానికి వీలు లేని వైద్యం అని .

మా డాక్టర్ ఆరెంపీ నాకు బాల్య మిత్రుడు. అయినను నా సైకిల్ ఎక్కించుకొని బడిదాకా తొక్కింది నేనే. కాబట్టి మా మధ్య చనువెక్కువ . మా డాక్టర్ ఆరెంపీ నేను చెప్పిందంతా విని " నువ్వు ఆ పంచాయతీ ఆఫీసు వైపు వెళ్లి , దాని ఎదురుగా వుండే హోటల్ లో ఓ వారం రోజులు పాటు టిఫిన్ చేసి ఆ తరువాత నాకు కనపడు . మందులు రాస్తాను " అన్నాడు .ఈయన ఇదేరకంగా దేరకంగా చాలా మందికి చెపుతున్నట్లు , ఇప్పటికే నా దృష్టిలో వుంది .

నేను అయన చెప్పినట్లు చేసి " ఆ హోటల్ లో టిఫిన్లు ఎంతో చండాలం . పైగా మన పంచాయతీ ఆఫీసు ఊరి చివర్న వుంది . పోయిరావటం ఓ ప్రయాస " అన్నాను .

"అక్కడేమిటీ ఎక్కడైనా సరే బజ్జీ పునుగు దోశ బోండా వంటి టిఫిన్లు ఛండాలంగానే ప్రాసెస్ చేస్తారు . మన పంచాయతీ ఆఫీస్ వూరికి చివర్న వుంది కాబట్టి - ఆటుపోయిన వాళ్లకు అక్కడ తినటం తప్ప వేరే మార్గం లేదు కాబట్టి , ఆ హోటల్ వాళ్ళు టిఫిన్స్ లో వుండే ఛండాలన్నీ అలాగే ఉంచుతారే కానీ దాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం ఏమీ చేయరు . ఇహ మన వూళ్ళో వున్నా హోటల్ లు అంటావా ? వాళ్ళ టిఫిన్ లు కూడా ఛండాలమే . ఎందుకంటే అందరూ వాడే పిండి , నూనె, మసాలా , రంగులూ వంటివి అన్నీ ఒక్కటే . కానీ వీరిలో వీరికి పోటీ ఎక్కువగా ఉండటం వల్ల - వీళ్ళు ఆ టిఫిన్స్ లోని ఛండాలన్నీ కప్పిపుచ్చేందుకు ఏవో

ఏవో రుచులు రంగులూ తెప్పిస్తారు . నువ్వు ఈ వారం రోజులూ నికార్సైన చెండాలం టిఫిన్స్ తిని వచ్చావు కాబట్టి - అన్నిట్లోనూ అదే ఉంటుంది -అనుకుంటూ , ఇక పై బైట చేసే టిఫిన్లు మాను . నీ రోగం తగ్గుతుంది . ఫో " అన్నాడు .

మా ఆరెంపీ గారు ఇదే రకంగా అనేక మందితో చెపుతున్నట్లు కూడా నా దృష్టిలో వుంది .

ఈయనేంటి ? ప్రజల మేలు కోరి ఇట్లా చేస్తూఉన్నడా   ? హోటల్స్ మీద ఏమన్నా పగ పట్టాడా ? పంచాయతీ ఆఫీస్ వద్ద వుండే హోటల్ లోనే శుచీ శుభ్రత లేదు . ఇహ ఊర్లో వుండే హోటల్స్ లోని శుచీ శుభ్రత ఎవరు పట్టించు కుంటారు ? అనే ఆలోచనను ప్రతి ఒక్కరిలోనూ కలిగించ దలిచాడా ? ఇలాగా పంచాయతీ ఆఫీస్ మీద ఏదన్నా తిరుగుబాటు చేస్తున్నాడా ? ఇంతకు ముందు ఈయన తమ్ముడు పంచాయితీ ఆఫీస్ వద్ద , పంచాయతీ వారి చోటులో ఓ హోటల్ ను నడిపి లక్షలు సంపాదించాడు . ఎందుకో కానీ పంచాయితీ వారు దాన్ని పీకి వేయించి - ఇంకొకరిచేత హోటల్ పెట్టించారు . తమకు రోజు ఫ్రీగా టీ టిఫిన్లు సప్లై చేసే కండీషన్ మీద అని జనం అనుకున్నారు . ఇది ఆ కూర్చి వేతకు ప్రతీ కారమా ? ఇప్పుడున్న హోటల్ లో ఓ సుందరాంగి క్యాష్ లో కూచుని ఉంటుంది .   "ఆరెంపీ గారి దెగ్గర వైద్యానికని వెడితే అయన నాకు కన్ను గీటాడు" అని ఆమె తన హోటల్ కి వచ్చేవాళ్లతో చెపుతూ - ఆరెంపీ గారిని అల్లరి పెట్టూ వున్నది .   దానికి బదులుగా ఇప్పుడు మా ఆరెంపీ గారు ఆమెను అల్లరి పెడుతూ ఉన్నడా ? ఏమి జరుగుతున్నది   ?

అయన మనసులో ఏమున్నదో ?

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

12. ఫలిత కేశ   **27-06-25**

ఆమె చెల్లె అనగా నా మరదలు నా ఇంటికి వచ్చింది అని ఆనందంతో ఉండగా - ఆమె నా దెగ్గరకు వచ్చి " బావగారూ మీతో ఓ చిన్న మాట . మల్ల ఎవరితో నూ అనొద్దు . ఇంతవరకూ ఆయనకు కూడా చెప్పలేదు .ఏమీ లేదు నా తలలో రొండు వెంట్రుకలు నెరిసినవి . మీ దగ్గర అన్ని బుక్స్ వున్నాయి గదా ? తెల్ల వెంట్రుకలను నల్ల చేసే ఉపాయం అందు ఎందునూ రాసి లేదా ? రాసి లేకపోతే ఆ బుక్స్ ఎందుకు దండగ ? వాటికి అగ్గెట్టేయమని అక్కకు చెపుతాను అన్నది .

అప్పుడు నేను నేను ఎంతో ఆపేక్షతో " ఓ గడుసుపోరీ నీకిప్పుడు యాభై అయినా గానీ ముప్పైగా కనపడతావు . నీకు తెల్ల వెంట్రుకలు కనపడటం నీ అందానికి లోటు తేవటం కోసమే . నా వద్ద ఫలిత కేస అనే ఆయుర్వేద తాళము పాత్ర గ్రంధము వున్నది . దాన్ని చదివి నీకు ఏదన్నా ఉపాయం చెప్పేస్తాను . ఓపిక పట్టు" అని చెప్పి ,ఆపై ఓ ఉడుం పట్టు పట్టి పుస్తకమంతా తిరగేసి " నువ్వు ఉదయమే నాలుగింటికి లేచి వీధి వాకిట్లో ముగ్గు వేసే వేళ ఐదుగురు ఇరుగు పోరుగమ్మల్ను పిలిచి జమ పరిచి " మనకు పతియే ప్రత్యక్ష దైవము - మనము మన అత్తా మామలను సేవించవలెను " అని చెప్పాలే. . వారితోటి చెప్పించాలే . ఆపై ఇంట్లోకి వచ్చి పతి దేవుని పాద పద్మాలకునమస్కరించి "తరించితిని " అనుకోవాలి .ఇట్లా నీవు ఏడూ రోజులు చేస్తే నీ తెల్ల జుట్టు నల్ల అగుదును " అని ఇందులో రాసి వుంది అని చెప్పాను . ఆ పోరి నమ్మక పోతే బుక్కు లోని ఆశ్లోకం చూపించి తన చేత చదివించాను

" బాగానే వుంది .కానీ--బా -- ఫలితం రాకపోతే ఎలా ? నేను వెర్రి దాన్ని అవుతాను కదా ?పోనీ అసలు తెల్లపడ్డ వెంట్రుకలే తిరిగి నల్ల పడినవాని గుర్తు పట్టటం ఎలా ? అని ఆమె అడిగింది .

" నీ ప్రశ్నకు ఇందులోనే సమాధానం చెప్పారు . నీ తెల్ల వెంట్రుకల రొండు కొసలు కలిపి ముడి వేసి పెట్టి - వారం రోజులు పాటు పతికి మొక్కావల్సింది . మీకు నిక్కచ్చి రుజువు దొరుకుతుంది . లేదంటే ఈ పుస్తకాన్ని తగలేయండి అని రాసి వున్నారు " అని నేను నమ్మకం చెప్పాను.

ఆమె ఆమె ఇంటికి వెళ్లి పోయింది . అటు పిమ్మట ఓ నెల తరువాత ఆమె భర్త చుట్టపు చూపుగా వచ్చి " అన్నా మీరు ఇచ్చిన తరీఖ వల్ల ఆమె తెల్ల వెంట్రుకలు మళ్ళీ నల్లనా ఐనవాని మాకు రూఢీ అయ్యింది . నాకూ తెల్ల వెంట్రుకలు వున్నవి . మళ్ళా ప్రత్యేకించి మిమ్మల్ని అడగటం ఎందుకులే అని - ఉదయం నాలుగింటికె లేచి షేవింగ్ చేసుకుని -స్నానం చేసుకోని ఆమె నిజ పాద పద్మాలకు మొక్కాను . అయినా నా తెల్లజుట్టు నల్లనా కాలేదు . దీని గురించి ఆ "ఫలిత కేశ" లో ఏమి అన్నారో చెపుతారా ?" అని అడిగాడు .
" తమ్ముల౦ గారూ మీరు పప్పులో కాలు వేసిరి . తెల్ల వెంట్రుకలు పడ్డ పురుషుడు " పిల్ల నిచ్చిన అత్తా మామల - జన్మ నిచ్చిన తల్లి తండ్రుల పాద పద్మాలను స్మరించుకొని వాటికి మొక్కవలెనని ఇందులో రాసివుంది . ఈ మొక్కే టపుడు తల్లి తండ్రుల పాద పద్మాలకు మొక్కటం కోసం ఎంత శ్రద్ధ , ఎంత సమయము కేటాయించారో - ఖచ్చితం గ అంతే సమయము శ్రద్ధ అత్తా మామలకు కూడా కేటాయింపుకోవాలి . కిలో లో సగం 500 గ్రాములు అన్నట్లు అంతా ఫిఫ్టీ ఫిఫ్టీ గా ఉండాలి . అప్పుడే ఫలితం "అని చెప్పాను.
" అన్నాగారూ ప్రకృతి మనను చిన్న చూపు చూసిందని తమరికీ తెలుసును. ఆడవారైతే గుండెను బండ చేసుకొని ఎదో రకంగా పతికి మొక్కి నల్ల జుట్టు తెచ్చుకుంటారు . తల్లికి తండ్రికి మొక్కిన రీతిన అత్తా మామలకు -- అత్తా మామలకి మొక్కిన రీతిన తల్లి తండ్రులకు

మొక్కటం   అనే సమతూకం మన వల్ల అవుతుందా ? కాబట్టి మనకీ తెల్ల జుట్టు తప్పదు అనుకుంటా . ఇరువురికీ సమ తూకంగా మొక్కే అలవాటు మనకు వుండే ఉంటే - మనకీ జుట్టు తెల్ల పడటం అనే ఈ సమస్యే ఉండేది కాదు " అని అతడన్నాడు .
"తమ్ముడూ కృషితో నాస్తి దుర్భిక్షం అన్నారు - మొక్కి చూస్తూ వుండు . ఎప్పటికొప్పటికీ అది సమతూకంలోకి పడక పోదు " అని నేను అతన్ని ఓదార్చాను .

నాకూ తెల్లజుట్టు వుంది . ఈ సమ తూకం సాధించే గొడవ పడలేక నాజుట్టును దాని ఖర్మానికి దాన్ని వదిలి వేసాను .

. గౌరవం కొద్దీ అచ్చంగా తల్లి తండ్రులకో , లేదా పెళ్ళాన్ని ఇచ్చారు అన్నా ప్రేమతో అచ్చం అత్తా మామలకో మొక్కితే ఏమవుతుందని అడగొద్దు . అప్పుడు మీ జుట్టు ఏమవ్వాలను కోరుకుంటూ ఉందో ? అదే ఐ పోతుంది.

ఆడ వారి విషయం లో ఈ సమతూకం గొడవే లేదు . వారికి వారిపతి భక్తి ఒక్కటి ఏ వంద సమతూకాల పెట్టు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

11.అన్నానికి అటుకులు --   26-06-25

" అన్నానికి అటుకులండీ - అన్నానికి అటుకులు " అంటూ ఓ కేక వినపడింది మా సందులో .

ఇదెంతో విచిత్రం చూద్దారి అనుకొని నేను నేను పిలవగా అతను లోనికి వచ్చాడు .

"పెంట్రుకలకు డబ్బాలు , రేకు డబ్బాలకు ఉల్లిపాయలు , పాత ఇనప ముక్కలకి పుల్లైసులు - అనే అరుపులు విన్నాను - ఇట్లాంటివిచిత్రమైన కేక వినటం ఇదే మొదలు . కొంప దీసి నువ్వు మా అమరావతి మనిషివా ఏమిటి ? విచిత్ర పు పనులు చేసే వాళ్ళు . చేసిపేరు తెచ్చుకోవాలి అనుకునే వాళ్ళందరూ   మన వూళ్ళోనే పుట్టి చస్తూ వుంటారు "   అని - మా తాత అనేవారు -- అని ,   నేను ఫెళఫెళ నవ్వాను . నా   నవ్వు మూలకంగా అతడు నాలోని స్నేహ స్వభావాన్ని గుర్తు పట్టాలని నా కోరిక .
అతడు అదే గుర్తు పట్టి   " ఇప్పటి వరకూ మన అమరావతి లో పుట్టి   విచిత్రమైన పనులు చేసి పేరు తెచ్చుకున్న మనుషుల గురించి నాక్కాస్త చెప్పండి " అని అడిగాడు. మన అమరావతి అన్నాడు కనుక అతడు మా ఊరి వాడే అన్న అభిమానం పొంగుకు వచ్చి - అతనికి కుర్చీ వేసి కూచో పెట్టి ఇట్లా చెప్పాను.

"అప్పట్లో మన వూళ్ళో ఓ మంగలి షాప్ ఉండేది . అతని పేరు గోగులు . అతని షాప్ లో ముందుగా వచ్చిన వారికి ముందుగా క్రాఫ్ చేయటం అనే సిస్టమే కాక - ఇట్లా వచ్చి అట్లా క్రాఫ్ చేయించుకు పోయే వెసులుబాటు కూడా ఉండేది . తొందరగా క్రాఫ్ చేయించుకొని వెళ్లి పోల్సిన వాళ్ళు - తమకు ఆ అవసరం ఏమొచ్చిందో చెప్పి గోగులు ను ఒప్పించ గలిగితే చాలు . వాళ్లకు - ఫస్ట్ ప్రయారిటీ ఇచ్చి క్రాఫ్ కొట్టే వాడు . ముందుగా వచ్చిన వాళ్ళు ఇదేమిటి అని అడిగితే తాను విన్నది వాళ్లకు చెప్పి వాళ్ళని కూడా ఒప్పించే వాడు . ఒక్కోసారి నా లాంటి వాడికి నా క్రాఫ్ ఇవాల్టి కి అవుతుందా లేదా అనే అనుమానం వచ్చేసేది . కానీ కొంచెం ఓపిక పట్టి కూచుంటే ఏవేవో గమ్మత్తు విషయాలు - విచిత్రపు కారణాలు వినే కాలక్షేపం దొరికేది . ఆ కాలక్షేపం కోసమే జనాలు ఆ షాప్ కి క్యూ కడుతూ వుండే వారు . ఇట్లా ఆ షాప్ ఫేమస్ అయ్యింది . నాకు తెలిసి , మన అమరావతి లో పుట్టి విచిత్రమైన పని చేసి పేరు తెచ్చుకుని ఫేమస్ అయినా మొదటి మనిషి ఇతడే "

" ఇంకొకరెవరయ్యా అంటే - అయన గురువయ్య. అయన ఓ హోటల్ పెట్టాడు . పార్సెల్ కట్టించుకో వాటానికి వచ్చిన వాళ్ళు ఎక్కువ సేపు వైటింగ్లో ఉండటానికి ఇష్టపడరు గదా ? గురవయ్య హోటల్ కి వెళ్లి "ప్లేట్ ఇడ్లీపార్సెల్ " అని చెపితే -- " ఎన్ని అని కాక - ఎంత లో ? అని అడిగే వాడు . " ప్లేటు ఇడ్లీ అర్ధ రూపాయ " అని అక్కడ రాసేఉండేది . వచ్చిన వాడు " అరవై పైసలలో " అని చెబితే - అర్ధరూపాయలో పార్సెల్ ఇడ్లీ కావాలనుకున్న వాడికన్నా ముందే వీడికి పార్సెల్ అందేది . ఈ లోగా ఇంకొక డెవడో వచ్చి " డెబ్బై పైసలలో పార్సెల్ ఇడ్లీ " అని అడిగితే " అరవై పైసల వాడి కన్నా ముందుగా వీడికి పార్సెల్ అందేది .ఇట్లా ఒక్కోసారి ధర రూపాయ దాకా పోయేది . హెచ్చుగా ఖర్చుపెట్టి అయినా సరే అందరి కన్నా నేనే ముందు అనిపించుకోవాలన్న కోరిక లేదా టెంప్టేషన్ అందరిలోనూ ఉంటుంది . ఈ కాన్సెప్ట్ కు కనెక్ట్ చేస్తూ గురవయ్య బిజినెస్ నడిపాడు . అట్లా అతడూ అతని హోటల్ ఫేమస్ అయ్యారు . నాకు తెలిసి , మన అమరావతి లో పుట్టి విచిత్రమైన పని చేసి పేరు తెచ్చుకుని ఫేమస్ ఐన రొండో మనిషి , అతడే "

నేను చెప్పేదంతా చెప్పనిచ్చి - ఆపైన అతడిట్లా అన్నాడు "అ గోగయ్య, గుర్వయ్య మా వాళ్ళే . వాళ్ళ వాళ్ళ బిజినెస్ మూలంగా ఫేమస్ అయినట్లు - నేను నా ఈ బిజినెస్ మూలంగా ఫేమస్ అవ్వాలని కోరిక కలిగి - ఈవిచిత్రపు బిజినెస్ కనిపెట్టాను" అన్నాడు . "నీవు చేసే ఈ విచిత్రమైన వ్యాపారం తో నీ పేరు ఫేమస్ అవుతుంది . ఢోకాలేదు ఫో " అని నేను అన్నాను

" నేనూ కోరుకునేది అదే . ఆ పైన మీ ఆశీర్వాదం " అని అత డన్నాడు .

మా ఇంట్లో మా మామ గారు తిష్ట వేసి వున్నాడు . అయన కలుగ చేసుకొని "ఇతడు కుచేల - శ్రీకృష్ణ ఘట్టాన్ని ప్రజలలో ప్రచారం చేస్తూ వున్నాడు అనిపిస్తూ వున్నది . ఇట్లా గూడ ఇతడు ఫేమస్ అవ్వొచ్చు .   ఇతడు మనమిచ్చేది పుచ్చుకొని - అతను ఇవ్వదలిచింది ఇచ్చుకోవటంలో ఎదో ఆధ్యాత్మిక సందేశం దాగి ఉందనిపిస్తోంది . అదేదో మనకు అర్ధం కాదు . రేపు గురువుగారిని ప్రశ్నిస్తాను " అన్నాడు .

అటు నుండి మా మనుమ రాలు వచ్చింది ."అదేంటో విచిత్రంగా -- ప్రతి వాళ్ళూ వచ్చి" ఈ పూట కు నువ్వు చద్దిన్నం తింటావా ? అని నన్నే అడుగుతారు . నా అన్నం ఈ అంకుల్ కి ఇచ్చి అటుకులు తీసుకొని వాటిని ఫ్రై చేసి, మషాలా పొడి చల్లి నాకు పెట్టండి నేను ఎన్నైనా తింటాను " అన్నది .

ఈ పిల్ల దాని అన్న గదిలోనుండి బయటికి వచ్చి " ఇతనిది భలే వ్యాపారం . కోట్లకు కోట్లు సంపాదించుకుంటాడు అనుకో . మనకు గుప్పెడు అటుకులు ఇచ్చి కిలో అన్నం పట్టుకు పోయి - దానిని క్యాటిల్ ఫీడ్ గా అమ్మి లక్షలు లక్షలు దించుకుంటాడు " అని విమర్శా చేసాడు .

చివరికి - మేము అసలు విషయానికి వచ్చాము . " ఎంత అన్నానికి ఎన్ని అటుకులు ఇస్తావు ? అని అడిగాను .

" మిగిలిపోయిన అన్నాన్ని పారవేయక్కరలేదు - దానికి కూడా   కూడా ఒక విలువ వున్నదనే షోషల్ ఈవేర్నెస్ ప్రజలలో తీసుకువచ్చి - తద్వారా నన్ను నేను పాపులర్ చేసుకోవాలని   ఇట్లా అటుకులు ఇస్తున్నాను . ఎదో లాభం ఉండి కాదు . అందుకని- మీ అన్నం క్వాలిటీ ని పట్టి కిలోకి- పావుకిలో అటుకులు ఇస్తాను . మీకు తెలుసుకదా ? బబితా బ్రాండు తో వండిన అన్నము 12 గంటలైనా పాడై పోనీ క్వాలిటీ తో ఉంటుందని ..మీరు నాకిచ్చే అన్నాన్ని ఆ రైసు తో వండినట్లు నాకు నమ్మకం కలిగిస్తే మీకు కిలో కి అరకిలో అటుకులు ఇస్తాను " అన్నాడు .
నా ఇంటి ఇల్లాలు వున్నది కదా ? ఆమె అందరి కన్నా   అఖండు రాలు . ఆమె ముందుకు వచ్చి నడుమున చేతులు వేసుకొని "ఇతడ్ని   ఆ బబితా రైసు కు సేల్స్ పెంచేందుకు పెట్టినట్లున్నారు . ఇతడి జీతం నెలకు ఏ మూడు లక్షలో   ఉంటుంది . వెడుతూ వెడుతూ తనకు దొరికిన అన్నాన్ని వీధి కుక్కలకు వేసి పోతాడు అంతే. నాకు తెలుసు . " అన్నది .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

10. స్వాతంత్ర పోరాటం . 15-06-25

మనకు చెప్పకుండా - మనకి ఇష్టం లేని పనిని - మన దేశంలో చేసే స్వాతంత్రము బ్రిటిష్ నాయకులకు వారికి వారి తరఫున వారి ఉద్యోగులకి ఉండేది . ఇలాంటి స్వతంత్రం వాళ్లకి వాళ్ళ దేశంలో ఉండేది కాదు కాబట్టి ఆ స్వతంత్రం కోసమని అంత దూరమునుండి మన దేశం లోని అన్ని రకాల పదవులకోసం వచ్చారు . ఇట్లగా "మన స్వతంత్రం " అనేది బ్రిటిష్ వారి చేతుల్లో ఉండేది - "మాది మాకివ్వండి" అని పోరి , మనము దాన్ని గుంజుకున్నాము .

ఆగష్టు 15 1947 న బ్రిటిష్ నాయకులు , ఉద్యోగులు, తమ చేతుల్లో వూనదీ పైన చెప్పినది ఐన స్వాతంత్యాన్ని భారతీయ నాయకులూ మరియూ ఉద్యోగుల చేతుల్లో ఇట్లా పెట్టి అట్లా వెళ్లి పోయారు . వెళ్లిపోయే వాడు తన విధులను అధికారాలను తన తరువాత వాడికి అప్పగించాలి అన్న సిస్టం ప్రకారం అప్పగింతలు జరిగాయి .

ప్రభుత్వాలను - అధికారులను "ప్రశ్నించటం ద్వారా " ఆ స్వాతంత్రము మీకు కాదు మాకు ఇచ్చి పోయారు " అని ప్రజలు ప్రకటించ తలుస్తారు . ప్రశ్నించక పోతే తమకు దక్కిన స్వతంత్రం ఎక్కువకాలం నిలబడదనిప్రజల ఉద్దేశ్యము .

" ఆ స్వాతంత్రము మీకు కాదు మాకు ఇచ్చి పోయారు " అని నాయకులు మరియూ అధికారుల అభిప్రాయము . ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవటం ద్వారా "స్వతంత్రం" వారి చేతుల్లోనే ఉందని వారు ప్రకటించుకుంటూ వుంటారు . సమాధానాలు చెపుతూ ఉంటే తమకు దక్కిన స్వతంత్రం ఎక్కువకాలం నిలబడదని వారి ఉద్దేశ్యము .

"ఎవడికి వున్న స్వాతంత్రము ఎవడు తీసుకున్నాడు? - తిరిగి ఎవడికి ఇచ్చాడు ? అన్నది సుస్పష్టం చేయకపొవటమే " బ్రిటిష్ వాడు చేసిన తిరకాసు . ఆడిన చదరంగం   .

వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి స్వంత రచన

9.మహా జాతర లు జరిగిలే ..   10-06-25

రామ మూర్తి నిద్ర లేచి అలా కూచోగానే -- ఊర్మిళా దేవి గారు ఓ కప్పుతో టీ తెచ్చి అయన పక్కనే ఉన్న టేబులు పై పెట్టింది . మూర్తి కప్పు వంక న ఆసక్తిగా చూస్తూ అట్లాగే వున్నాడు .ఆది చూసి న దేవిగారు " హమ్మాయా .. అయన కప్పును పట్టించుకున్నారు . ఆన్ లైన్ లో ఎంత వెతికినా ఎవరికీ దొరకని కప్పు నాకు దొరికి కేవలం 500   కె ఇంటికొచ్చి పడింది . ఇలాంటి చైనా పింగాణీ కప్పు చైనా రాజవంశస్థుల ఇండ్ల తప్ప మరొక చోట చూడలేము అని

పక్కింటి ఆమె అన్న మాటలు ఈన వినుండాల్సింది . అయన చే అడిగిపిచ్చుకుని ఈ కప్పు గొప్పతనము ఏమిటో ఆయనకు చెపుతాను . నేనంటే ఏందో అనుకుంటూ వుండెనే " అని తలపోసింది . ఆపై "ఎందండీ ఆటా చూస్తా ఉండేది ?" అని అడిగింది .

" ఆబ్బె ఎమీ ఉండాలా " . భార్యలో ఎదో ఆసక్తి రేకెత్తించి తాను చెప్పాలనుకున్నది చెప్పేదానికని మూర్తి అట్లా అనివుండే . " ఏమీలే ఏమీలే " అని నాలుగు సార్లు భార్యతో అని , భార్యలో ఆసక్తి బిల్డుప్ అయింది అనుకున్నాక " తన బండి కి ఎదో ట్రబులు వచ్చిందని చెప్పి ఆ మహదానంద మూర్తి నా బండి తీసుకో పాయనే. కదా ? తీసుకో పోతే పోయిండు పోప అనుకోవటానికి వీలు లేకుండా వాడి భార్య కాని దానిని ఇంకో ఆడదానిని వెనకెక్కించుకొని ఎక్క డెక్కడికో తిప్పతా వున్నాడు .ఆ బండి తోటి నదులు దాటుతున్నాడు . కొండలెక్కుతున్నాడు . " ఏందయ్యా మహదానందం నీకిది తగునా ? "అని అడగటానికి వెళ్ళాను . అయన భార్య రామా ప్రభ నాకు టీ తెచ్చింది. నేను - నా నిరసన ను ముందుగా ఆమెకు తెలపాలని అలోచించి - ఆ కప్పు ఆమె చేతినుండి గుంజుకొని దాన్ని మనింటికి పట్టుకొచ్చేసా. ఆ కప్పునేనెందుకు పట్టుకోచ్చానో తెలుసుకుంటుంది కదా ? అని . దానితో వాడికి బడితే పూజ జరుగుతుంది కదా? అని . ఇదంతా కల ఏ అయినాగానీ ఈ కప్పు మాత్రం ఆ కప్పులాగానే వున్నది . అందులోని చాయ్ తో సహా " అన్నాడు

ఈ మొగుడు ముండాకొడుకు సొంతఇంటి కప్పును మెచ్చుకోకపోగా దానిని పొరుగింటి కప్పు తో పోలుస్తున్నాడని ఊర్మిళా దేవి కి అర్థం అయ్యింది . దాంతో ఆమె మనస్సు అగ్గిమీద గుగ్గిలం అయ్యింది .

"మీ కలలో అయన దాన్నెవత్తినో వెనకేసుకు తిప్పాడని చెప్పి మీరు అయన భార్య చేతిలోని కప్పు గుంజుకు వచ్చానని చెపితే నమ్మటానికి నేనేమన్నా బుడిత్తునా ? తిక్కలమ్మణా ? .అయన ఎంజాయ్ చేయటం చూసి ఓర్వలేక -మీరు మీమ కలలో అయన భార్య చేయిపట్టి మనింటికి గుంజు కొచ్చారు? అదేకాదూ ? మీ కల ? నిజం చెప్పండీ " అని రంకెలేసింది . వేడి వేడి టీని భర్త బట్టతల పైన ఒంపేసింది .అదే ఊపులో మార్చింగ్ చేసుకుంటూ తమకు రొండిల్ల పక్కన ఉన్న మహదానంద మూర్తి భార్య ఐన రామా ప్రభ దెగ్గరికి వెళ్లి " మీ అయన మా బండి తీసుకొని - దాన్నెవర్తినో వెంటేసుకొని పుట్టలూ గుట్టలూ తిరుగుతున్నాడంట . ఏమైనా మీ అయన జాగర్త . మన కాపురాలు కూలి పోయేట్లు వున్నవి " అని చెప్పి వచ్చింది . మహదానంద మూర్తి ఇంటికి వచ్చినాక అయన ఇంట్లో మహా జాతర జరిగింది ." మీరు కప్పును కాదు ఆమెనే గుంజుకొచ్చారు . నాకు తెలీదా ?" అంటూ ఊర్మిళా దేవి కూడా తనింట్లో కూడా ఓ మహా జాతర జరిపింది.



వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కధ .

8.శాశ్వత కీర్తి శేషులు   07-06-25

ఛుక్ ఛుక్ ఛుక్ మని రైలు పోతూ వున్నది .

పాంట్రీ కార్ నుండి ఒక వేండొర్ వచ్చి - నా ఎదుటి బెర్త్ లో వున్నాయనను తట్టి లేపి " సార్ నాన్ వెజ్ మీల్స్ విత్ వెజ్ కూర్మా " ఆర్డర్ మీదేనా? అని అడిగాడు . అయన అది తిని - నాది నేను తిని కబుర్లలో పడ్డాము .
" ఐయామ్ పీఎం .. ఐ మీన్ ప్రణవ్ మిశ్రా- రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ . గవర్నమెంట్ అఫ్ జ్ఞ్యాన ప్రదేశ్ స్టేట్ " అన్నాడు .

"అయ్యా విన్నాను . "ది స్టేట్" లో వెయ్యెకరాల విస్తీర్ణంలో -" అరెంబ్లీయే భవనం "నిర్మిస్తూ వున్నారని- దాన్ని నిర్మాణాన్ని మీరే పర్య వీక్షిస్తూ వున్నారని వార్తా పత్రికల ద్వారా తెలుసును . ఇప్పటికి ఆరేళ్ళు ఆయనే? . ఇంత వరకూ దాని పునాదులు కూడా లేవలేదు .అది మీ వైఫల్యమేనా ఏమి ? అని నేను అడిగాను .   అయన ఉద్యోగ విరమణ చేశానని చెప్పేక నాకు వచ్చిన ధైర్యం తో నేను ఆయన్ని ఇట్లా అడగటం అయింది . నేను కూడా ఉద్యోగ విరమణ చేసినవాడినే అని తెలుసుకున్నాక నాకు సవివరంగా సమాధానం చెప్పాలని ఆయనకు మనసయ్యింది .

ఆయన అన్నాడు -- " మాకు ఒకే పార్టీకి చెందిన ఇద్దరు అగ్రశ్రేణి నాయకులూ వున్నారండి . ఒకరు పీఎం. అనగా పూజిత్ మున్షీ . మరొకరు సీఎం . అనగా చాముండా మిశ్రా . ఈ ఇద్దరి మధ్య గట్టి పోటీ వుంది .ప్రజలు కూడా త్రాసులోని ముల్లులా వీరిద్దరి మధ్యా మొగ్గుతూ - తగ్గుతూ చెరి కాసిని ఓట్లు వేస్తూ వుంటారు . ఇప్పుడు ఇద్దరూ కూడా వయసు మీరిపోయారు . ఎప్పుడైనా సరే వారిలో ఎవరైనా సరే, ఠపక్కన హరీ అనేయొచ్చు . నేను ఆ వెయ్యి ఎకరాల అరెంబ్లీయే భవనం పూర్తి చేసానే అనుకోండి - ఆ తరువాత ఎంత కాలానికైనా సరే ముందుగా పీఎం అనగా పూజిత్ మున్షీ గారు మరణించారే అనుకోండి . అప్పుడు సీఎం గారు స్వయంగా పూనుకుని ఆ వెయ్యకరాల బిల్డింగ్ కు పీఎం అనగా పూజిత్ మున్షీ గారి భవన్ అని నామకరణం చేసి నివాళులు అర్పించక తప్పదు . కానీ ఈ భవనం మూలకంగా ఆయనకు అంత శాశ్వత కీర్తి రావటం ఈయనకు అనగా సీఎం గారికీ అయన మద్దతు దారులకు ఇష్టం లేదు .

ఇట్లగాక ముందుగా సీఎం గారు అనగా చాముండా మిశ్రా గారే మరణించారు అనుకోండి - అప్పుడు పీఎం గారే అనగా పూజిత్ మున్షీ గారే స్వయంగా పూనుకొని ఆ బిల్డింగు కు సీఎం భవన్ అనగా చాముండా మిశ్రా భవన్ అని నామకరణం చేసి నివాళులు అర్పించక తప్పదు . చాముండా మిశ్రాకు అంత శాశ్వత కీర్తి రావటం పీఎం గారికి అయన మద్దత్తు దారులకు ఇష్టం లేదు .ఈ కారణాలతో ఇరువురిలో ఎవ్వరూ కూడా భవన నిర్మాణాన్నీ పట్టించుకోవటం లేదు మాకు నిధులివ్వడం లేదు ., కాలం ఏదన్నా కరుణించి ఇద్దరూ ఒకే సారి చస్తే తప్ప ఆ భవన నిర్మాణం పూర్తి కాదు. ఆ భవనం మూలకం గా వచ్చే శాశ్వత కీర్తి మా మరణం తరువాతనైనా సరే , మాకే దక్కాలి అనే పాయింట్ మీద ఆ వెయ్యి ఎకరాల భావనమూ మూలకు పడుతూ లేస్తూ వున్నది . "

" ఇట్లా కూడా అవుతుందా? అండీ ?" అని నేను అడిగాను .

"రాజకీయాలు అంటే అట్లాగే అవుతావండి " అని అయన నవ్వాడు .

" ఎందుకో అనుకుంటి గోంగూరకా ?" అని మాకో జానపద గీతము వున్నది . దాని అర్ధము ఏమో - అనేది ఇప్పుడు మీరు నాకు భోదాపరిచినందుకు మీకు నా నమస్కారాలు సారూ అని నేను ఆవలించాను .

వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ .

7.కుడి కాలురా మొగుడా ... 06-06-25

మన వాళ్ళ అమ్మాయి కి మన వాళ్ళ అబ్బాయికి పెళ్లయింది . మన అమ్మాయి పుట్టింటికి "బిడాయి" ఇచ్చి - మళ్ళా అదేతీసుకొని కారెక్కింది . పెళ్ళికుదిరిన రోజునుండీ -పెళ్లి పూర్తి అయినదాకా అమ్మాయి పడిన హడావుడి ఎంతో వుంది . ఆమె లోని ఉత్సాహం నిద్రపోదాము అన్నది . అందుకని అమ్మాయి కారు ఎక్కగానే అబ్బాయి భుజం మీద కు తలవంచి ఇంతకు ముందు ఎన్నడూ ఎరగని మొద్దు నిద్రపోయింది . ఆ నిద్రా సుఖంలో కూడా అమ్మాయి యొక్క " అత్తింటి వారి పట్ల జాగర్త " అనే జాగరూకత ఒక్కటే కాస్త అరకన్నులతో మేల్కొని మావున్నదని అనుకోవాలే. మరి అబ్బాయి ఏమి చేస్తూ వున్నాడని మీకు సందేహం వస్తే అతడు పూర్తి మెలకువతో ఉండి ఆమె తల నిమురుతూ - ఏవో కళలు చూపిస్తున్నాడు అనే చెప్పాలే .అంటే ఇతడు పెళ్లి అయినా మూడ్ లో నే వున్నాడని చెప్పాలును .

" అమ్మాయీ కుడికాలు ముందు పెట్టి లోపలి కి రామ్మా " అని అమ్మాయి యొక్క అత్తారింటి ముత్తైదువలెవరో స్వాగతం పలికారు . అమ్మాయి కుడి కాలు పైకి లేపింది . అబ్బాయి చూస్తూ

ఊరుకోకుండా "కుడి కాలు కుడి కాలు " అని గొణిగి ఆమె డొక్కలో పొడిచాడు . అబ్బాయి యొక్క సరసాన్ని గుర్తుపట్టిన అతని అమ్మింటి వారు " కుడికాలు కుడికాలు " అని అరిచారు . అమ్మాయి హాఫ్ జాగరూకత లో ఉన్నదని ఇందాక నే అనుకున్నాము కదా ? అందువల్ల ఆమె కంగారు పడి
" ఈ పెళ్లి వలన కుడి ఎడమలు తారు మారు అవ్వుతావా ఏమిటి ? నా కుడికాలును ఇప్పటి నుండి ఎడమకాలు అని పిలుస్తారు కావచ్చునా ? అని ఆలోచించింది . సరే అని ఎడమ కాలు ఎత్తింది . మళ్ళా కూడా " ముందు కుడి కాలు " అనే మాటలే వినిపించాయి . అమ్మాయి ఒకసారి కుడికాలు ఒక సారి ఎడమకాలు పైకి ఎత్తుతూ ఆ గడపముందే ఎదో ఒక డాన్సు వేసినట్లు అయ్యింది . అమ్మాయికున్న అందాన్ని పట్టి అది దేవతా నాట్యం కి మొదటి స్టెప్పులు వంటివి అని అబ్బాయి అనుకున్నాడు . చివరికి అమ్మాయి అబ్బాయి యొక్క చేయి పట్టి గుంజి నువ్వు మాట్లాడొద్దు అని చెప్పి- కుడి కాలే ముందుకు పెట్టి అత్తారింటిలోకి చొచ్చింది .

కాలం అనే కారు నెమ్మదిగా కదిలి అబ్బాయి ని తెచ్చి అతడు ఎదురు చూస్తూ వున్న శోభనా చల ఘట్టం దెగ్గర దించింది . అబ్బాయి పేరు చలపతి . అమ్మాయి పేరు శోభన . మా ఇద్దరి కలయికే "శోభనా చల ఘట్టము" అని ఈ అబ్బాయే ఒక తెలుగు మాటను కాయిన్ చేసేడు . అమ్మాయి వచ్చి పాలగ్లాసు ఇచ్చి - అతని పక్కనే వున్న కుర్చీలో కూచుని హుస్కీ బుస్కీ కబుర్లు చెప్పింది ." చాల్లే మంచం మీదకు పద " అనటానికి అబ్బాయికి సిగ్గు అడ్డొచ్చింది .

సీను సరిగ్గా పండింది అనుకున్నాక - అమ్మాయి ఆవలించి చిటికెలు వేసి "ఇప్పుడైనా నిద్ర పోవద్దా? " అన్నది .

నువ్వెళ్లి పడుకో - నేను వస్తాను అని అబ్బాయి అన్నాడు . అప్పుడు అమ్మాయి మంచం ఎక్కిముడుచుకు పడుకుని మొగుడుం గారిని ఓరకంటితో గమనిస్తూ వుండింది .

అబ్బాయి తాను కూడా -- కిచకిచలాడే ఆ పందిరి మంచం మీదకు ఎక్కబోయాడు ." ముందుగా కుడి కాలు పైకి లేపి వచ్చి నా పైకి పడండి . మనకు శుభం జరిగి కొడుకు పుడతాడు " అని అమ్మాయి అన్నది .

ఈ సంగతి తెలిసినా తెలీక పోయినా గానీ అబ్బాయి పైకి లేపింది కుడి కాలే . అమ్మాయి అన్న మాటలతో తానూ లేపింది ఎడమకాలు కావచ్చునా ? అని అబ్బాయి అనుమానం లో పడి ఈ సారి ఎడమ కాలు లేపి మంచం మీద పడబోయాడు ." కుడి కాలు కుడి కాలు " అని అమ్మాయి గొణిగింది . ఆత్రం లో వున్న అబ్బాయి కుడి ఎడమల తేడాని సరిగ్గా పోల్చుకో లేక పోయినాడు . ఇట్లా నాలుగైదు పర్యాయాలు అయ్యింది . అబ్బాయి ఆ మంచం దెగ్గర ఎత్తుకు ఎక్కే రేసు గుర్రం లా కదం తొక్కాడు అంటే వదిలి పోతుంది .

" కుడి కాలురా మొగడా... ఆ... ఆదే కుడి కాలు అంటేను . అలాగే వచ్చి మీద పడు " అని అమ్మాయి కిస్సా కిస్సా నవ్వింది . దీనితో కాపురం బాగానే ఉండేట్లు ఉందని అబ్బాయి తోచుకున్నాడు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కధ


LET'S EXPLOR
LONDON
TAXI

6."మన పక్క కోడలు"   05-06-25

"ఏమంటున్నదేమిటీ "మన పక్క కోడలు" ? అని అడిగాడు చింతిత్తు మూర్తి , లోనికి వస్తున్నా భార్యను చూసి . ఆమె ఎదురింటిటకి వెళ్లి తృప్తిగా కబుర్లాడి తిరిగి వస్తూ వున్నది. మన పక్క కోడలు అనబడ్డ ఆ అమ్మయి పేరు సరళ . చింతిత్తు మూర్తి గారికి చెందిన ఏరియా నుండే సరళా గూడ రావటం వల్ల, వచ్చి వీరి ఎదురింటిలోనే లోనే కాపురం ఉండటం వల్ల, వీరు ఆమెను - మా పక్క నుండి వచ్చిన కోడలు అనటానికి బదులు " మా పక్క కోడలు " అని అభిమానంగా పిలుచుకుంటారు . ప్రాంతీయ అభిమానం మరీ పొంగుకొచ్చినపుడు " మా పక్కనుంచి పిల్లను తెచ్చుకుంటే మంచి కోడళ్ళువస్తారు . ఆ వచ్చిన వారు ఎంత ఒద్దిక తో వుంటారో చూడండని " సరళని ఓ ఉదాహరణగా చూపుతారు .
" మన కోడలు మన పక్క కోడలు కాదు కాబట్టే " మనమిద్దరమూ ఇట్లా ఒంటరిగా ఉంటున్నాము " అని కూడా వీరు అనుకుంటూ వుంటారు . వీరి కోడలు హైద్రాబాద్లో ఉంటుంది . వీరిని రాండ్రి అనది - పొండ్రీ అనది " అదేమన పక్క కోడలై తేనా ? అని భార్య భర్తలిద్దరూ సరళ యొక్క సుగుణాలను చేర్చించుకుంటూ వుంటారు .
" మనపక్క కోడలు " అని మనము ఏదో అనుకుంటాము కానీ - అదంతా తుస్సే నండీ " అని చేతులు తిప్పుతూ చెప్పటం మొదలు పెట్టింది చింతిత్తు మూర్తి భార్య " నేను వెళ్లే సరికి ఆ పిల్ల బట్టలు మడత పెట్టి సూట్ కేసుల్లోకి సర్దుకుంటూ వున్నది ." అమ్మాయీ ఎక్కడికన్నా ప్రయాణమటె ? అని అడిగాను .అందుకు ఆపిల్ల " ప్రయాణం అంటూ ఏదీ కాదు పెద్దమ్మా . మనము ఎన్ని మార్లు వినటం లేదూ? హార్ట్ ఎటాక్ లనేవి తెల్లవారు జామునే వచ్చి మనుషులు పోతూ వున్నారని .అలంటి వార్తే ఒకటి ఇవాళ కూడా చదివాను . ఇట్లాంటి హార్ట్ ఎటాకీ మా మామా గారికి వస్తే ఎట్లా అన్న ఆలోచన వచ్చింది. ఆయనకి అలాంటిది ఏదన్నా వస్తే ఈయన నన్ను బయలు దీయక మానరు కదా ? ఆలా బయలు దేరావల్సి వస్తే అప్పటికప్పుడు తబ్బిబ్బులు పడటం కన్నా - "అయన హార్ట్ ఎటాక్ కి మా ప్రయాణం" కోసం ముందే ఓ సూట్ కేసు సర్ది ఉంచుకోవటం మంచి ది కదా ? అని ఒక సూట్ కేస్ సర్ది వుంచుకుంటున్నాను . ఆ హార్ట్ ఎటాక్ మూలకంగా - అయన కోసం అని మేము ఓ వారం వుండవలసి వస్తే అప్పుడెట్లా ? అని అలోచించి అందుకోసం కూడా ఓసూటుకేసు సర్దుకుంటాను . అది రేపు చేస్తాను . అట్లాగే అయన మరణించి ఆ శ్రార్ధ కర్మల కోసం ఓ ఫది పాతిక రోజులు ఆటే వుండవలసి వస్తే ఎట్లాగా ? అన్న ఆలోచన కూడా వచ్చింది . అందుకోసమని ఎల్లుండి ఇంకో సూట్ కేసు సర్దుతాను అన్నదండి ఆ సరళ . దాని అఘాయిత్యం కూలా .. ఎంత దుష్ట ఆలోచన చేసిందో చూసారా అంటా ?? అని - ఆయాసపడుతూ ఆగింది చింతిత్తు మూర్తి భార్య .
" మన పక్క కోడలు కాబట్టే ఆమాత్రం ఆలోచన చేసింది . మన కోడలు అయితే ఈ ఆలోచన కూడా చేయదేమో ? " అని నిట్టూర్చాడు చింతిత్తు మూర్తి. ఎంతైనా అయన పక్క ఏరియా గొప్పదే ..ఆ పక్క కోడళ్ళు కూడా గోప్పోరే..

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

5.కంబోడియా లోని శైవ మతం 01-06-25

హిందూ వుల మొదటి దేముడు వరుణుడు . నీరే ప్రతి దానికీ జీవం ఇస్తుంది కాబట్టి , నీటి వల్లనే సృష్టి చక్రం నడుస్తూ వుంది కాబట్టి నీటికి అధిపతి ఐన వరుణుడు మొదటి దేముడు అయినాడు .

ఎవరైతే సత్యం పలకటమే తమ జీవన విధానంగా చేసుకుంటారో - వారి తో వరుణుడు సఖ్యత గా ఉండి వారికి హాని కలుగకుండా చూసుకుంటాడు--వారితో తన శక్తిని పంచుకుంటాడు . అందువల్ల సత్యవంతులు ఎక్కడ వుంటారో అక్కడ వర్షాలు సమృద్ధిగా పడుతవి అని రాయబడింది. సృష్టి వృద్ధి చెందటం మరియూ నశించి పోవటానికి {ఎండి నశించి పోవటమూ - కుళ్ళి నశించి పోవటం } మూలకారణము ఐన శక్తీ అంతా నీటి లోనే వున్నది కాబట్టి - నిరంతరమూ సత్యము పలికే వారు -- సత్యము పలకటం ద్వారా తమకు అబ్బిన శక్తిని నీటి ద్వారా చూపగలరు .సత్యవంతుల చేతిలో వున్న జలమే మంత్రజలం.{ అంటే ఎదో ఒక పూజ చేసినాకా ఇచ్చే జలం మంత్రజలం కాదు అని} . మంత్రజలంతో శాపాలు ఇచ్చినట్లు - శాప విమోచనలు చేసినట్లు , వరప్రదానాలు చేసినట్లు మనము చదివే పురాణ కథలు అన్నీ , మనలను అబ్బుర పరచటానికి కాక మనను సత్యము పలికేలా ప్రోత్సహించటానికి , సత్యము పలికే వారికి చేకూరిన శక్తిని గ్రహించండి అని చెప్పటానికే వున్నాయి . ఇదే సత్యమేవ జయతే కి మూలము . సత్యము పలకటం ద్వారా నీటికి వున్న శక్తులు అన్నీ మీ శక్తులు అవుతవి. వరుణుడు నీటి అడుగున నిర్మించబడిన"సుఖ" అనే భవనంలో నివాసం ఉంటాడు .

ఇప్పుడు మనకు తెలిసిన కంబోడియా మహాభారత కాలంలో కాంభోజ రాజ్యము . వీరు హిందూ ఇజం ను - అందులో శైవాన్ని ఎక్కువగా ఆచరించి - తరువాత వైష్ణవం వైపు మళ్లారు . వీరు మొత్తము హిందూయిజం నే విస్మరించి బుద్ధిజమ్ వైపు మళ్లే రోజుల నాటికి శివుడు విష్ణువు ఒక్కరే అని చెప్పే "హరిహరుడు "ఎక్కువ ప్రాచుర్యం లోకి వచ్చాడు. వీరు ఆ దేముని తలపై ఒక సగము కిరీటము ఒక సగము జటా జూటము { జుట్టు} చూపించటం ద్వారా హరిహరుని విగ్రహాలకు రూపం ఇచ్చారు . భారతీయ శిల్పరీతులలో హరిహరుడు ఒక చేత త్రిసూలం ఒక చేత చెక్రము ధరించి వుంటారు .
వీరు హరి హరుని తరువాత భోదిసత్వుని రూపాన్ని ఎక్కువగా ఆరాధించారు . బోధిసత్వుడు అనగా ఇక మునుముందు కాలంలో బుద్ధుని రూపంగా జన్మించ బోయే వాడు. ఈ రకపు ఆరాధనా కాలంలో - వారు - మరణించిన తమ పూర్వికులు హిందూ దేవతా రూపాలలోకి మారిపోయారని - ఇప్పుడు వున్న వారు మరణించిన పిదప భోదిసత్వునిగా జన్మిస్తారు -అనే నమ్మకాన్ని ఏర్పరుచు కున్నారు .దీనితో "నేను మతం మారితే నా పెద్దలు

ఏమవుతారో ? "అనే చిక్కు ప్రశ్నలు అన్నీ కొట్టుకు పోయినట్లు అయ్యింది . దీని పర్యవసానంగా దేముళ్ళకు జరిపే ఉత్సవాలు పూజలు పెద్దలకు కూడా జరిపినట్లు అయ్యేది. హిందూ ఇజం కంబోడియాలో తిరిగి ప్రాముఖ్యతలోకి వచ్చినాక-- ఇంతకు మునుపు దేముళ్ళు గా మారిన పెద్దలందరూ తిరిగి మరణించిన పెద్దల రూపంలోనే పూజింప బడ్డారు . పూజించటానికి వీలుగా మరణించిన ప్రతి పెద్దకీ రూపం ఇవ్వటం సాధ్యం కాదు కనుక - పెద్దలందరికీ గుర్తుగా తొమ్మిది రకాల విగ్రహాలు ఏర్పాటు చేసి వాటికి పూజలు చేసారు . ఇవే వారి పాలిట మన నవగ్రహాలు వంటివి . మనము నవగ్రహాలకు చేసే పూజలు కూడా - మన పెద్దలను ఉద్దేశించి చేస్తున్న పూజలే అవుతాయా ? నవగ్రహ శాంతులు అంటే "ఓ పెద్దలారా - మీ వారసులమైన మాకు కష్టాలు కలిగించ వద్దు అని విన్నవించుకోవటమే నా ? పురాతన హిందూ గుడులలో నవగ్రహ మండపము కూడా ఒక భాగంగా ఎందుకు లేదు ??

కంబోడియాలో ఎక్కువ కాలము నిలిచి వున్నది శైవము మరియూ వారి లింగా రాధన . లింగము తమకు జన్మనిచ్చిన పెద్దలకు సంకేతము కాగా దాని చుట్టూ వున్న పానవట్టము - తాము జన్మమెత్తినపుడు - భూదేవి తమ కోసం చూపిన జాగాకి గుర్తుగా వీరు భావించారు . మరి కొంత కాలము పోయాక ఆలోచనలలో మార్పు వచ్చి - భూమిలోకి పోయి నశించి పోయినది అంతా { మనుషులతో సహా } తిరిగి భూమి కారణంగానే ప్రాణం పోసుకోవటం గురించి ఆలోచించారు . అప్పుడు భూమి లేదా పానవట్టము జీవరాశులు యొక్క ఆవాసంగా చూడ బడింది . శివలింగము నశించి పోయిన దానిని పునరుత్పత్తి చేసే శక్తిగా గుర్తించ బడింది .{ ఒక స్త్రీకి సంతానము నష్టము అయితే ఆ నష్టాన్ని పూరించేది ఏది ? అన్న రీతిలో ఆలోచించారు }

ఇలాంటి భావాలతోనే కాక "ఈ ప్రాంతము సారవంతమైనది" అని ప్రజలు ఆమోదించిన చోట్లలో లో కూడా శివలింగ ప్రతిష్టలు జరిపారు. భూమికి శివలింగానికి ముడి పెట్టిన వీరు - తాము తమ ఊరిని ఖాళీ చేసి మరొక ఊరుకు వెళ్లే సందర్భము వస్తే - తాము వెళ్లే చోటుకల్లా తమ ఊరి శివలింగాన్ని తరలించుకు పోయేవారు . ఈ అలవాటు వల్ల కంబోడియాలో శైవారాధన చాలా ప్రముఖంగా - చాలా కాలం పాటు జరిగినట్లు రికార్డు అయ్యింది . లింగాన్ని తరించుకు పోవటం లో ఉద్దేశ్యము ఏమిటి ? ఒక స్త్రీతో శృంగారం జరిపి అలసిన పురుషుడికి , మరల తక్షణ ఆసక్తి శక్తీ కలగాలంటే అతనికి మరొక క్రొత్త స్త్రీని చూపించటమే కదా మార్గము అని ఏమో? . కంబోడియా రాజులూ కూడా - ప్రజల ఆదరాభి మానాలు పొందాలని- ఇట్లా ప్రజలు తరలించుకు వచ్చిన శివ లింగాలకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేసే వారు .
భారత దేశపు వీర శైవులు - తమ శిరస్సులను శివునికి సమర్పించుకున్నట్లు కొన్ని కథలు వున్నాయి. కంబోడియన్లు తాము శివునికి అంకితం అయినపుడు - స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మందిర నిర్మాణాలలో- వెట్టికి కూలీ పని చేసి తమ పాపాలు పరి హారము అయినట్లు భావించే వారు . ఈ ధోరణి వల్ల ఆంగ్కోర్ లో పెద్ద పెద్ద గుడులు నిర్మించటం రాజులకు

సులువు- చవుక అయ్యింది ఇట్లాగా శైవిజం వల్ల గుడుల నిర్మాణాలు చేపట్టాలనున్న రాజులు ప్రోత్సహింప బడ్డారు .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .



ఏడిబిట్-43 /౨ లో శైవ మతం image of god VARUNA

4. బెంగాల్ కరువులు 29-05-25

బెంగాల్ రాష్ట్రంలో 1769 మరియూ 1773 మధ్య ఆహారపు కరువు సంభవించింది . ఈ కరువు కరువు వలన పది లక్షల మం4. ది వరకూ చని పోయారు . వర్షాలు పడక పోవటం ఈ కరువుకు ఒక కారణం కాగా, కరువు పరిస్థితిలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారు అనుసరించిన విధానాలు ఈ మరణాలకు ఒక కారణము . బ్రిటిష్ వారు బెంగాల్ రైతులను వరి పండించటానికి బదులు నీలిమందు మరియు గంజాయి వంటి పంటలను పండించ మని ప్రోత్సహించారు .బ్రిటిష్ వారు గంజాయి పంటను, చైనాకు ఎగుమతి చేసి అధిక లాభాలు సంపాదించటం తమ తొలి ప్రాధాన్యం గా చేసుకుంది . వరి పండించే రైతులే తగ్గి పోయారు అనుకుంటే - పడవలసిన వర్షాలు పడక వున్న కాస్తా వరి పంట కూడా ఎండి పోయింది . ఇది కరువుకు దారి తీస్తుంది అని తెలిసినప్పటికీ - వరి ధాన్యానికి కొరత ఏర్పడితే దానిని ఎక్కడినుండి అన్నా దిగుమతి చేసుకొని తెచ్చి బెంగాల్ లో అమ్మటం ద్వారా అధిక లాభాలు సంపాదించవచ్చునఅన్న అమానవీయ కోణం లో ఆలోచించిన బ్రిటిష్ వారు కరువు నివారణా చర్యలు ఏవీ చేపట్టలేదు . చివరికి బియ్యం ధరలు విపరీతంగా పెరిగి - అవి కొనలేక పది లక్షల మంది { వన్ మిల్లియన్ } బెంగాలు పేద ప్రజలు మరణించారు . ఈ కోటి మరణాలు మానవ తప్పిందం వల్ల జరిగినవిగా లెక్క వేస్తారు . బెంగాలీ బ్రాహ్మలు ఎప్పటినుండో చేపలు తింటూ వుండే వారు . ఈ కరువు కారణంగా వారు సముద్రపు చాపలు అధికంగా తినటం అలవాటు చేసుకొని - అందరితో పాటు చేపలే ప్రధాన ఆహారం గా తిన్నారు . భారత దేశము అంతటా వుండే బ్రాహ్మలు చేపలు తినటం ఓ తప్పిదంగా భావిస్తూ ఉండగా - ఈ కరువు కారణంగా బెంగాలీ బ్రాహ్మణులూ చాపలు తింటంలో ఏమీ తప్పులేదనే ధోరణికి పోయారు .

మిగతా భారతీయ బ్రాహ్మణులను చూసి " బ్రాహ్మణులూ చేపలు తిన రాదు " అన్న కట్టడి కి వీరు కూడా పోయే వారేమో కానీ - ఈ కరువు మూలంగా వారు ఆ కట్టడి కల్పించుకో లేదు. ఇది చెప్పటానికి అసే ఈ కరువు సంగతులు చెప్పాను.

1943 లో కూడా బెంగాలులో వర్షాలు లేక ఓ ఆహారపు కరువు వచ్చింది . ఈ కరువు రోజుల్లో అప్పటి బ్రిటన్ ప్రధాని విన్స్టన్ చర్చిల్ అనుసరించిన ధోరణి వల్ల ఆహారం లేక - పారి వేయబడ్డ మృత దేహాలనుంచి వ్యాపించిన జబ్బుల వల్ల - ముప్పది లక్షల మంది { త్రి మిలియన్ } బెంగాలీలు మరణించారు . దీనికి అప్పటి బ్రిటిష్ ప్రధాని విఅనుసరించిన వైఖరి ఏ కారణం అని చెబుతారు . 1939 లో మొదలైన రెండో ప్రపంచ యుద్ధము 1943 నాటికి మంచి ఊపు అందుకుంది . యుద్ధములో పాల్గొనే బ్రిటిష్ సేనలకు నిరంతర ఆహార సరఫరా జరగాలి - ఆహార లేమి బ్రిటిష్ సేనలు అపజయం పొందకూడదు అనే ధోరణిని అవలంభించిన చర్చిల్ - సేనల కోసం అని అధికంగా ఆహారాన్ని నిల్వ చేయించాడు . అసలే కరువు -ప్రభుత్వమే ఆహారాన్ని

దాచటం . ఇట్లాగా మూడు కోట్ల మంది భారతీయుల మరణాలు చేర్చిల్ వల్ల జరిగాయని లెక్క వేస్తారు .

ఈ వరల్డ్ వార్ రొండు కాలం లో వచ్చిన కరువులో ఆనాటి బెంగాలుకు కావాల్సిన ఆహారము బర్మా నుండి దిగుమతి అవుతూ ఉండేది . ఈ దిగుమతులు అలాగే కొనసాగుతూ ఉంటే బెంగాలు కరువులో అంత మంది చని పోయే వారే కాదు. కానీ 1942 లో జపాను దేశము బర్మాను స్వాధీనము చేసుకుని అక్కడ నుండి బెంగాలుకు ఎగుమతి అవుతున్న ఆహారానికి అడ్డు కట్ట వేసింది .ఎందుకంటే బ్రిటిష్ ఇండియా వారి శత్రు వర్గములోది కాబట్టి . మరి ఈ అడ్డుకట్ట ఉత్తరువులకు భాద్యుడు ఐన జపాను అధికారి ఎవరో ఒకరు వుంటారు కదా ? ఈ అధికారి తాను వేసిన ఉత్తరువుల వల్ల కూడా బెంగాలు 1943 కరువు మరణాలు జరిగాయని గుర్తించి - పశ్చాత్తాప పడి - బెంగాలు మృతులు తనను క్షమించాలి అంటూ ఓ వీలునామా వంటిది రాసి - తన మరణానంతరము మాత్రమే దానిని చదవాలనే నియమం పెట్టి - దానిని తన వారసులకు అందచేశాడు . ఈ వారసులు ఆ వీలునామాని జపాన్ ప్రజలకు -మరియూ ప్రపంచ ప్రజలకూ

బహిర్గత పరుస్తూ "తమను తమ కుటుంబాలను భారతీయులు క్షమించాలి " అనే విజ్ఞప్తి చేశారు . ఈ క్షమాపణ కోరిన విషయము జపాన్ వారి టీవీలలో మాత్రమే వచ్చింది. చేర్చిల్ యొక్క తప్పును ఎంచటానికి కాక - జపాన్ వారి "హంబుల్ బిహేవియర్" ని మీ దృష్టికి తేవటానికి అని ఈ 1943 కరువు గురించి రాసాను .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .

కాలక్షేపపు రచనలనే కూండా ఇలాంటి రచనలను కూడా ఆదరించి ఆమోదిస్తున్న వారందరికీ నా ధన్యవాదాలు - నమస్కారాలు .

3.కంబోడియా చెరిత్ర **-08 .** కొన్ని విషయాలు

కంబోడియా చెరిత్రనుండి తెలిసిన కొన్ని విషయాలు మీకోసం . కంబోడియా అంటే హిందూ సంస్కృతికి మరో ప్రతిబింబము అనే అభిప్రాయము నాకు వున్నది .
కంబోడియా లోని ఆంగ్కోర్ వాట్ {Angkor Wat } లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన {నేడు శిధిలావస్థలో వున్నది } పురాతన విష్ణు మూర్తి ఆలయము శివాలయము వున్నది అని మీలో ప్రతి ఒక్కరికీ తెలుసు . కంబోడియా అంటే ఇండియాకు అద్దంలో ప్రతిబింబము వంటిది అంటే ఆనాటి కంబోడియను రాజులు భారతీయ దేవుళ్లను మతాలను బాగా ఆదరించారు

అని అర్ధము . ఈ ఆదరణ కేవలము దేముని మీద భక్తి తో నేనా? లేక మరొకందుకా ? అన్న కోణం లో చూద్దాము .

కంబోడియా రాజులు భారత దేశపు సంస్కృతిఎందుకు మొగ్గు చూపారు ? అనే ప్రశ్న వస్తే - భారతీయ రాజులలో కాస్త గట్టి వారు ఎవరైనా సరే వారు ఈ భూమండలాన్నీ ఏలుతున్న రాజులుగా కీర్తింప బడేవారు . అవును అనటానికి భారత వాసులకు అభ్యంతరం ఉండేది కూడా కాదు . భారత దేశములో ఉన్న సాహిత్యము సంస్కృతి , సంప్రదాయాలు ,గుడులు, మత బోధనలు, పురాణాలు వంటివి అన్నీ ప్రజల నుండి ఏ అభ్యంతరాలూ రాకుండా చూసుకునేవి .

ఉన్న కాస్త కంబోడియాని ఏలుతూ - "ఈ భూమండలాన్ని ఏలుతున్న రాజు" అని కంబోడియా ప్రజలతో పిలి పించుకోవాలంటే ?- అందుకు ప్రజలను ఒప్పించాలంటే భారత దేశపు తరహా సంస్కృతి సంప్రదాయాలు , పురాణాలు, గుడులు, వంటివి తమరాజ్యంలో కూడా ఉంటే సరి అన్న అభిప్రాయం కంబోడియా రాజులలో కలిగింది . ఇందువల్ల వారు భారతీయ సంస్కృతిని అనుసరించారు .{నా అభిప్రయం- మనము కోరుకున్న లబ్ది ఇచ్చే దేముడు మాత్రమే మనని ఆకర్షిస్తాడు . అదేవిధంగా కంబోడియా రాజులు తాము కోరుకున్న లబ్ధి{ అనగా - భూమండలాన్ని ఏలే రాజులు అని పిలిపించుకోవటం } భారతీయ మతాలు ఇస్తూ ఉండటం వల్ల వారు భారతీయ మతాన్ని తమ సొంతం చేసుకున్నారు / అనుసరించారు- }

ఎవరైనా రాజుకు గొప్పతనము ఎలావస్తుంది ? తన ప్రజల పాలిటి శత్రువులుగా ఉన్నవారిపై యుద్ధాలు గెలిచినప్పుడు ,తన పరిపాలన రీతుల వల్ల రాజ్యాన్ని సుభిక్షముగా ఉంచి నపుడు , గత సంప్రదాయాలను మరింతగా అనుసరించినపుడు - రాజుకు ప్రజలలో గొప్పదనము వస్తుంది .

భారత దేశపు యొక్క ఒక రాజు యొక్క గొప్పతనము ఎలా తెలుస్తున్నది ? . అతడు పై పనులన్నీ చేయాలి లేదా ఆ పనులన్నింటి బదులు మరో పని ఏదన్న చేయాలి . ఆ మరో పని ఏమిటి ?అంటే అది యజ్ఞము . యజ్ఞ్యాల వల్ల లన ప్రజలకు సురక్షిత ,సుభిక్షత ఏర్పడుతాయని భారతీయ పురాణ సాహిత్యము చెపుతుంది . అంటే ప్రజలకు కావాల్సింది ఎదో అది అంతా యజ్ఞమే ఇస్తుంది . "మీకోసం మేము ఎన్నో చేస్తున్నాము " అని చెప్పదలిచిన రాజులు యజ్ఞము తల పెట్టే వారు . దీన్నే కంబోడియా రాజులు కూడా అనుసరించారు . భారతీయ పద్ధతులను సంప్రదాయాలను ప్రజలలో ప్రచారము చేసి యజ్ఞము అంటే ఏమిటో తెలియ పరిస్తేనే కదా? కంబోడియా ప్రజలు యజ్ఞము అనేది తమ కోసమే జరుగుతున్నది అని అర్ధం చేసుకుంటారు ? రాజులకు విధేయులుగా వుంటారు .అందువల్ల ఎదో ఒక యజ్ఞము చేసి "మీ పట్ల మాకు గల భాద్యత నిర్వహిస్తూ వున్నాము " అని కంబోడియా ప్రజలని నమ్మించటానికి అని కూడా కంబోడియా రాజులు --భారతీయ

సంప్రదాయాలను అనుసరించారు . అనగా యజ్ఞ్యము అనే కాన్సెప్ట్ భారత్ లో వుంది కనుక - ఆ కొన్సెప్టు వారికి కూడా లబ్దిని చేకూర్చేది గా వుంది కనుక - కంబోడియా వారు భారత్ సంప్రదాయాలను అనుసరించారు
భారతీయ భావాలూ ఎక్కువగా నే కంబోడియాలో ప్రచారము ఐనందువలన - ప్రజలు తమ రక్షణ కోసం రాజు గారే కాక - లేదా రాజుకన్నా ఎక్కువగా దేముడే పూనుకోవాలన్న ఆలోచన లో పడ్డారు .అందువల్ల వారు అతి దీర్ఘ కాలం కొనసాగిన ఆలయ నిర్మాణాలకు పన్నుల రూపంలో నిధులు ఇచ్చారు .
దేముని నుండి రక్షణ అర్ధించటం కోసం అని భారతీయ బ్రాహ్మణులూ "పాశుపత" అనే స్తోత్రాన్ని చదువుతారు . దీన్ని చదవటం కోసం అని కంబోడియా వెళ్లిన భారతీయ బ్రాహ్మణులు అక్కడ ఆదరణ పొందారు .ఇలాంటి బ్రాహ్మణుల మూలంగా కూడా కంబోడియాలో హిందూ భావనలు వ్యాప్తి చెందాయి . అత్యధిక రక్షణ కలుగచేసే "పాసు పతము "అనే ఆయుధాన్ని ధరించిన వాడు శివుడు . పాశుపత ము అనే ప్రార్ధన కారణంగా శివ మతము కంబోడియాలో విస్తరించింది . శివుని కోసం కంబోడియాలోఎన్నో గుడులు ఏర్పడగా - Angkor ఏరియా లోనే శివునికి కూడా ఒక గుడి కట్టారు .ఆ గుడి పేఋ Banteay Srei "బంటీఐ శ్రేయ" . కంబోడియా అంతా ఆంగ్కోర్ కేంద్రంగా అభివృద్ధి చెందింది కనుక ఈ గుడి కూడా ఆంగ్కోర్ ఏరియా లో నే వుంది.
ఇది కాక Ta Prohm టెంపుల్ "త Prohm టెంపుల్ " పేరిట బ్రహ్మకు కూడా ఒక గుడివుంది . కంబోడియన్లు శివ కేశవ బ్రహ్మ అన్న భేదం లేక అందరికీ ప్రాముఖ్యం ఇచ్చారు . కంబోడియన్ లు కాలానుగుణంగా బ్రహ్మ గుడులను బుద్ధుని గుడులుగాను - బుద్ధుని గుడులను బ్రహ్మ గుడులుగాను మార్చుకున్నారు . భవిష్యత్తులో బ్రహ్మ గుడులు బుద్ధుని గుడులు గా మారకుండా చూడటానికి తద్వారా బౌద్ధ వ్యాప్తి జరగకుండా చూడటానికి అని కాబోలు - భారతీయులు బ్రహ్మ గుడులనే నిషేధించుకున్నారు అని నా అభిప్రాయము { ఈ విషలు ఒక కొత్త కోణము లో వున్నవి మరియూ యదార్ధము అయివుండే అవకాశం వున్నది కనుక మీకు పరిచయం చేసాను. వేరే ఉద్దేశ్యాలు ఏమీ లేవు }
రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .


Siva temple in combodia

2.మూడు తరాలు



పై ఫోటో వెనుక

గుంటూరు నుండి అమరావతి అమరేశ్వర స్వామీ గుడి వద్దకు వెళ్లే దారిలో - **14** మయిలు . లేమల్లె - నరకుళ్ల పాడుఅనే ఊర్లు తగులుతవి .ఇంకా అనేక ఊళ్ళు ఉండవచ్చును కానీ ఈ మూడే మనకు ముఖ్యము .మా అమ్మ పేరు సావిత్రి. ఆమెపుట్టినిల్లు మల్లాయపాలెం అనే గ్రామము . మా నాన్న గారి పేరు లక్ష్మీ నరసింహయ్య గారు . వారికీ మొదటి భార్య గతించటం తో -మా తల్లిని రెండో వివాహము చేసుకున్నారు . నేను రెండో భార్యకు మొదటి మోగా పిల్ల వాడిని . అందువల్ల నన్ను ఎంతో అపురూపంగా పెంచారు. అప్పటికి మా నాన్న గారు రెండు రైస్ మిల్లులకు ఓనర్ . సంపన్నుడు .అందువల్ల నాకు జరగని అచ్చట్లు ముచ్చట్లు లేవు .

మా అమరావతి పక్కనే ధరణికోట అనే గ్రామము వున్నది . అందులో కొండూరి అన్నపూర్ణమ్మ గారని మా పెద్దమ్మ ఉండేది . ఆమెకూడా సంపన్నురాలే.పిల్లలు లేరు ఆమె ప్రోద్బలము మరియూ చొరవలతోనే మా తల్లీ తండ్రుల వివాహం జరిగింది . నేను పుట్టినందువలన - తాను చేసిన వివాహము ఫలప్రదమైనదని ఆమె ఆనందించింది . చెల్లెలు బిడ్డను గాబట్టి ప్రేమగా చూసుకున్నది . ఆమె ప్రేమ మురిపెం కొద్దీ ఆమె ఒకనాడు 'గుంటూరు వెళ్లి పిల్లవాడికి ఫోటోలు తీయిద్దాము " అనే ప్రేరణ పెట్టింది . ఆ రోజుల్లో గుంటూరుకు **35** పైసల చార్జీ .మా పెద్దమ్మా మా అమ్మా నన్ను ఎత్తుకొని గుంటూరు లో వున్న ఆమె తమ్ముడు ఐన విశ్వనాధం గారు అనే అయన ఇంటికి తీసుకెళ్లారు . విశ్వనాధం గారికి ఇద్దరు ఆడపిల్లలు . వారు నన్ను ఎంతో గారము చేసి
నాకు తలదువ్వి చొక్కా వేసి లాగు తొడగా వోయారు . లాగు వద్దు అని నేను ఏడ్చానుట . సరే ఫోటో స్టూడియో కి పోయి అక్కడ చూసుకుందాము అని అనుకున్న మా వారు గుంటూరు లో అప్పటికి ఫేమస్ ఫోటో స్టూడియో అయిన " నెప్ట్యూన్ " ఫోటో స్టూడియో కి పట్టుకు వోయారు .
ఈ స్టూడియో ఆరోజుల్లో - గుంటూరు తెనాలి ప్రాంతాల నుండి మద్రాసుకు ప్రయాణం కట్టి సినిమాలలో చేరాలి అనుకున్న వారందరూ ముందుగా ఇక్కడే ఫోటోలు దిగే వారు .
ఎన్ని చేసినా కానీ నేను లాగు వేసుకోక వోవటంతో -చివరికి ఎదుటి వారే లొంగి " చొక్కా మోకాళ్ళ దాకా వున్నది - ఫర్వాలేదు , పైగా మొగపిల్లవాడు " అని నిర్ణయం చేసి నాకు ఫోటో తీయించారు .
ఇదే కాక చెక్క గుర్రం మీద బంగారపు గడియారం పెట్టుకుని కూచున్న ఫోటో కూడా ఒకటి తీయించారు .
మా అమ్మకు అక్కలు ముగ్గురు . పుసు లూరు లో ఒకామె , బాపట్లలో ఒకామె , పెనుమాకలో ఒకామె వుండే వారు . నా ఫోటోలు వీరి అందరి ఇళ్లకూ చేరాయి . నాకు పాతిక ముప్పై వచ్చేవరకూ
ఈ ఫోటోలు అందరి ఇండ్లలోనూ గోడలకు ఉండేవి . మా ధరణి కోట అమ్మ గతించి వోయేంత వరకూనూ ,మా పెనుమాక అమ్మ చెంచమ్మ గారు గతించి వోయేంత వరకూనూ - ఆమె ఇంటి గోడల మీద నా ఈ ఫోటోలు రెండూ ఉండేవి . ఈ ఫోటో గురించి ఆమె చెప్పిన కబుర్ల వల్లనే నేను ఈ ఫోటో సంగతులు మీకు చెప్పగలిగాను .

మా ఇంటి గోడల మీద వున్న నా ఫోటోలను- నా భార్య ఉమా దేవి చూసి - ఎప్పుడో ఎందుకో సేకరించి మా ఫోటో ఆల్బమ్ లో దాచి పెట్టింది .ఈ ఫోటోలు చెంచమ్మ గారి ఇంటి గోడల మీదన వుండటము మా పిల్లలు కూడా స్పష్టంగా ఎరుగుదురు .
నిన్న ఎదో కారణమున మా అబ్బాయి మా మనుమడు ఐన ఉమా నిఖిల్ నందన్ యొక్క ఆటా పాటల యొక్క వీడియో చూపాడు . "పిల్లవాడు అచ్చం నాలాగే వున్నాడు అని నేను అనగా
అవును పెనుమాక నాయనమ్మ ఇంటి గోడల మీద నీ ఫోటో ఉండేదే ? అచ్చు అట్లాగే వున్నాడు అని పోల్చి చెప్పాడు . నేను సంతోషించి - నా భార్య కూర్చిన ఆల్బం లు తెరిచి అందులోనుండి ఈ ఫోటోలు బయట పెట్టాను .
నా మనుమడు అని కాక - ఆ పిల్ల వాడిని చూసిన ప్రతి సారీ - మా పెనుమాక అమ్మ పుచ్చా చెంచమ్మ గారి ఇంటి గోడల మీద వున్న నా ఫోటో నా కళ్ళలో ఫ్లాష్ అయింది . అందువల్ల నమనుమడు ఉమా నిఖిల్ నందన్ అచ్చు నా వాలే వున్నాడని నాకు నూరు శాతం నమ్మకం కుదిరింది . కుదిరి "రామ కృష్ణ వంటి మనిషి తరం తరువాతి తరం వరకూ కొనసాగుతూనే ఉండవలసింది అని దేముని నిర్ణయము అయింది కాబోలు అని ఆనందించాను . నా రూపమే కాక నా మనస్సు నా బుద్ధి , నా ఆలోచన సరళి వంటి వి కూడా వీరు ప్రదర్శిస్తే నేను అమరుడుని కూడా అయినట్లే .

1.కొన్ని విషయాలు 16-05-25

నేను కంబోడియా చెరిత్ర అనేది రాయటం మొదలెట్టాను. వాటి వల్లనో ,లేక మరొకందు వల్లనో పేస్ బుక్ వారు నాకొక మెసేజ్ పెట్టి అందులో "మీరు చాలా తఱచుగా"హై క్వాలిటీ కంటెంట్ ను" పోస్ట్ చేస్తూ వున్నారు . అందువల్ల మీ పోస్టులకు విస్తృత్ర ప్రచారం కలుగ చేస్తాము " అని నాకు తెలిపారు . ఇది వారిదైనా పద్దతిలో నాకొక అభినందన అనుకుంటాను .

కంబోడియా చెరిత్ర రెండు మూడు భాగాలు రాయగా - ఇద్దరో ముగ్గురో ఇప్పటికే మెచ్చుకున్నారు . ఆ ఇద్దరూ ముగ్గురూ కూడా చాల ఉన్నత విద్యావంతులు . ఇది కూడా నాకొక ప్రోత్సహం

కంబోడియా చెరిత్రను అధ్యనం చేస్తూ నేను అనేక విషయాలు గ్రహింపు చేసుకున్నాను . వాటిలో కొన్ని .

ఇద్దరు ముగ్గురు కూచుని మాట్లాడుకుంటున్నపుడు - అందులో ఎవడు చేమత్కారంగానూ- కల్పనలు జోడించి మాట్లాడగలడో వాడే ఎక్కువమంది చేత వినపడతాడు . అంటే నేను చెప్పింది ఎక్కువ మంది వినాలి అనుకున్న వాడు సత్యము అనే దాని జోలికి పోకుండా

మాట్లాడతాడు .   బుద్ధుడు వీరి గురించి, బయటకి పండినట్లు కనపడి లోపల పచ్చిగా వున్నా మామిడి పళ్ళు అని చెప్పాడు . సత్యము జోలికి పోని వారు , సత్యము అనే దానిమీద -అభూత కల్పనలు చమత్కార ప్రసంగాలు అనే సమాధులు కడుతూ దుఃఖాన్ని పెంపు చేస్తూ వున్నారని బుద్ధుని అభిప్రాయము . బుద్ధుని దృష్టిలో సత్యము అంటే అంతటా వున్న దుఃఖమే .అంతటా వున్నది దుఃఖమే అన్న సంగతి నిజం కాక పోతే - పొత్తిళ్ళలో పడుకున్న పాప మొదలుకొని పాడే మీదకు పోయే వారి వరకూ వున్నా ప్రతి ఒక్కరూ తమకు సుఖమే కావాలని కోరుకోవటం జరగదు . దుఃఖము ఎల్లా వేళల ఉండగా దానిని తప్పించుకుందుకు సుఖము వెతుకుతాము .
సత్యాన్ని విస్మరించటం అన్నది రెండు మూడు వందల ఏండ్ల కింద లేదు . ఎందుకు లేదు? అంటే కీర్తి కండూతిని తీర్చుకునేందుకు ఇప్పుడు వున్నా సోషల్ మీడియా అప్పుడు లేక పోవటమే .

కీర్తి కండూతి తీర్చుకోవటం కోసం అని చమత్కార ప్రసంగాలు ఇచ్చే వారు అప్పటిలో లేక పోవటం వల్ల భారత దేశము ను గురించి న విషయాలు కొన్ని - వాటి ప్యూరెస్ట్ ఫారం లో విదేశీయులకు లభ్య పడినవి . . ఈ లభ్యతను బట్టి విదేశస్తులు భారత దేశము దాని హిందూ ఇజం గురించి కొన్ని విషయాలు గ్రంధస్తం చేసి ఉంచుకున్నారు .

మనము మన దేహము కోసము అని ఆహారము తీసుకుంటాము . అదే రీతిగా భారతీయులు తమ ఆధ్యాత్మిక అవసరాల కోసం హిందూ మతము అనే ఆహారాన్ని తీసుకుంటారు . మనము తినబోయే ఆహారా న్నీ -తిన్నదానిలో ఏది వంటబట్టింది ఏది విసర్జితము అయింది అనే విషయాలను మనలను మనమే పరిశీలించుకొని తెలుసుకుంటాము   . దీనికి ఏ కన్ను వాడు తున్నాము ? ఎడమ కన్నా ? కుడి కన్నా ? లేక రెండూనా ? ఇదే విధంగా మనము ఆచరించబోయే హిందూ మతములో ఏమున్నది ? ఇందులో ఏది మనసుకు ఎక్క నున్నది ? ఏది వ్యర్ధంగా మారి పోనున్నది ? అనే విషయాలను కూడా హిందూ మతాన్ని ఆచరించే మనిషే పరిశీలించుకోవాలి . ఈ పరి శీలన కు కావాల్సిన కన్నులు ఏమిటి? అంటే ఒకటి శైవ మతము - రెండోది వైష్ణవ మతము . రెండుకళ్ళు వున్నపుడు అందులో ఏది గొప్ప అన్న ప్రశ్నయే రానట్లు - ఈ రెండు మతములలో ఏది గొప్పది అన్న ప్రశ్నయే లేదని - హిందూ మతాన్ని అవగాహన చేసుకున్న విదేశీయులు భావిస్తారు . ఈ దృష్టితో చూసి --వారు శివ కేశవుల లో ఎవరు గొప్ప అన్న ప్రశ్న జోలికి పోరు , ఆ సంగతిని పరిశీలనయే చేయరు .

కంబోడియా వారి దృష్టిలో మన "నంది" అనేది హిదువులలోని ఆది బ్రాహ్మణుడు అని ఒక వూహ . ఈ ఊహను ప్రపంచం కూడా విశ్వసిస్తూ ఉంటుంది .నందిని వీరు "ప్రేఅహ్ కో" , అనే పేరిట పిలుచుకున్నారు. డిస్కవరీ ఛానెల్ లో వచ్చిన ఒక కార్యక్రమం లో "That bull is ఏ బ్రాహ్మిన్" అని పేర్కొన్నారు. ఇదే సంగతిని నేను గతం లో రాసిన ఒక వ్యాసంలో పేర్కొన్నాను . అప్పుడే కొద్ది మంది అదేమిటి బ్రాహ్మణుడు అంటే ఒక ఎద్దు లాంటి వాడని మీరు

అంటున్నారా ?అని విమర్శ చేశారు . డిస్కవరీ వారికి ఆ అభిప్రాయం ఎందుకు కలిగిందో అన్న దానికి ఇప్పుడు నాకు ఎదో మూలము దొరికింది అని నేను భావిస్తాను.

కంబోడియన్ ప్రజలు హిందూ మతం వేరని - శైవ మతం వేరని విశ్వసిస్తారు. శైవ మతం ఒక్కో సారి రెండు కళ్ళలో ఒకటి . ఇంకొక సారి ఇది రెండు కళ్లూ కానీ మరో కన్ను అయిన త్రినేత్రము . మనలో కూడా రెండు కళ్లూ కానిది మూడవది ఐన మనో నేత్రము ఒకటి వుంది .

హిందూ మతము లో వున్నా లబ్ధిని శైవము వైష్ణవమూ ద్వారానే కాకుండా మనో ధర్మమును అనుసరించి చూడటం ద్వారా కూడా పొందవచ్చునని ఈ మూడో కన్ను తెలియచేస్తుంది.

శివుని యొక్క నంది ఎనిమిది రూపాలు ధరించి భూగోళపు అన్ని వైపులకు శైవ మతాన్ని ప్రచారం చేసిందని కంబోడియన్ల నమ్మకము . పురుషులే సుదీర్ఘ ప్రయాణాలు- ప్రచారాలు చేయగలరు కాబట్టి ఎద్దును బ్రాహ్మణులకు చిహ్నంగా ఎన్నుకున్నారు . వేరే వారు కామధేనువును చిహ్నంగా తీసుకొని - అందులోనే అంతా ఉందని చెపుతూ తమ మత ప్రచారం చేసుకున్నారు . మీరు నందిని పూజించినా , కామ ధేనువు ను { అవును పూజించినా } ఆయా మతాలను జన ఆమోదయోగ్యంగా ప్రచారం చేసిన వారిని గౌరవిస్తూ వున్నారని నా అభిప్రాయము . ఇట్లగా శైవమతానికి బ్రాహ్మణులే మూలం అని తెలుస్తుంది . శైవ మతస్థులు మాత్రమే బ్రాహ్మణులూ అన్న భావం నా చిన్నతనం రోజులలో ఉండటం నేను ఎరుగుదును .

హిందూ మతం లో ఉంటూ శైవాన్ని మాత్రమే ప్రచారం చేసే సంప్రదాయాన్ని నందినాథ సాంప్రదాయము అంటారు . ఈ నందినాథ సాంప్రదాయము ప్రతి వ్యక్తికి లేదా ప్రతి ప్రాంతానికి అనువైనట్టిదిగా వుండే పద్ధతులను భోదిస్తుంది. మంత్రాలను కాదు . ఇందు వల్ల భారత దేశము లేదా ప్రపంచమంతటా వుండే శైవులు - తమ దైన సొంత రీతులలో పూజలు ఉత్సవాలు నిర్వహిస్తారు . నందినాథ సాంప్రదాయము శైవ మతానికి యోగాని జతకలిపి ప్రచారము చేసింది. వారు ఆలా ప్రచారం చేసినందువల్ల శివుడు - పద్మాసనం వేసికొని కూచున్న రూపాన కనపడతాడు . భౌతిక శరీరాన్ని వుపయోగించి , అభౌతికము ఐన మోక్షాన్ని సాధించటం యోగ యొక్క అసలు ఉద్దేశ్యము . యోగాతో మోక్ష సాధన చేయటము ఒక సుదీర్ఘ ప్రయాణము . ఈ ప్రయాణములో తారస పడే విషయాలకు-మజిలీలకు అనేక మాటలు - కొన్ని మార్మిక మైన పేర్లు వున్నవి . యోగాలో ఎదురయ్యే పరిస్థితుల కారణంగా పుట్టిన - మాటాలలోని మర్మమును విశదీకరిస్తూ పుట్టిన గ్రంధము అష్టాంగ యోగ అనపడుతుంది. హిందూ గా ఉంటూ శైవమతము అవలంభిస్తూ - మనో నేత్రంతో హిదుత్వము ను అవగాహన చేసుకోగలం అని నమ్మిన వారు శివునికి ఇచ్చిన రూపమే ముక్కంటి . శివుడు యోగముద్రలో కాక వేరే విధంగా కూచున్నట్లు చూపించే రూపాలు - హిందూమతము లోని

శైవమతము అందులోని వేరే సంప్రదాయానికి చెందినవి అని గుర్తించాలి అని నా అభిప్రాయము . నందినాథ సాంప్రదాయము కానిది "శైవ సిద్ధాంత" గా తెలియపడుతుంది . శైవానికి -నాట్యానికి , శైవానికి -సంగీతానికి , శైవానికి -వైద్యానికి జత కలిపి ప్రచారము జరిగినపుడు శివుడు పేరు పేరు రూపాలలో పేర్కొన బడినాడు . {ఉదాహరణకు- వైద్యముతో కలిసినపుడు బైద్యనాథ్ - నాట్యముతో కలిసి నపుడు నటరాజు } { ఈ విషయాలన్నీ నా సొంత అభిప్రాయాలు } ఇలా దానికి దీనికి కలిపి ప్రచారం చేయటం నిజంగా జరుగుతుందా అని అనుమానము వస్తే - బుద్ధిజం వైద్యముతో కలిసి ప్రచారము అయ్యిందన్న సంగతి మనము గుర్తు తెచ్చుకోవాలి .

ఇది నా సొంత అభి ప్రాయము . దేని మీద విమర్శా కాదు. చూడలిసిన కోణములలో ఇది ఒక కోణం అని అనుకోని వదిలి పేయండి .

రచన సేకరణ వివరణ - వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్- గుడి అమరావతి .